www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...
ఆదివారం, జూలై 13, 2025 RNI No : TGTEL/25/A1676 సంపుటి : 1 | సంచిక : 09 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ CMD

## అధిక శాతం వడ్డీ చెల్లింపులు కష్టం
# అవుతోంది

- అందుకోసం రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోంది
- వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించుకున్నప్పుడే అభివృద్ధి
- హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాం
- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం
- రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాం
- హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్ నిర్మిస్తాం
- రీజినల్ రింగ్ రోడ్‌కు అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం: సీఎం రేవంత్
- సీఎం రేవంత్‌తో పీఎం ఆర్థిక సలహా మండలి చైర్మన్ భేటీ



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం సీఎం రేవంత్ రెడ్డి ని జూబ్లీ హిల్స్ నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్ మహేంద్ర దేవ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే అంశంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన పై దృష్టి సారించినట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక మిగతా 2లో...

## అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గృహాలకు
# పక్కా భవనాలు నిర్మిస్తాం

- రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఈత చెట్లు,5 లక్షల తాటి చెట్లను నాటడమే లక్ష్యం
- నల్గొండ జిల్లాకు మరో 10 వేల రక్షణ కిట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం
- రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్




**విశ్వంభర, నల్లగొండ బ్యూరో:** అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ వసతిగృహాలు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు స్థల సేకరణ చేస్తే భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పోన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలు ,కళాశాలలు, సంక్షేమ హాస్టళ్ల భవనాల నిర్మాణానికి జిల్లాల వారీగా సల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నల్గొండ జిల్లాలో 32 బిసి సంక్షే మపాఠశాలలు,కళాశాలలు,సంక్షేమ వసతి గృహాలు ఉండగా సుమారు 30 అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, మిగతా 2లో...



## హైదరాబాద్‌లోని కల్లు కాంపౌండ్లలో ఆకస్మిక
# తనిఖీలు..

- నమూనాల సేకరించిన ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు
- అనుమతి లేకుండా కల్లు దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు
- శేరిలింగంపల్లి సిద్ధిక్‌నగర్‌లోని కల్లు కాంపౌండ్ సీజ్.. కేసు నమోదు

వివరాలు 2లో

## ప్రభుత్వ పథకాలను
# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించాలి
- కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి
- నియోజకవర్గాన్ని హెల్త్,ఎడ్యుకేషన్ ల హబ్ గా తీర్చిదిద్దాం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ



**విశ్వంభర, సంగారెడ్డి బ్యూరో :** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. సంగారెడ్డిలోని తన నివాస ంలో ఆందోల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను దశలవారికి అమలు చేస్తున్నమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, భూభారతి, రైతు రుణమాఫీ, రైతు భీమాలను అమలు చేయడంతో పాటు పెన్షన్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం, ధాన్యం కొనుగోల్లు, సన్నాలకు రూ. 500 బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నమని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకి వివరించాలని మిగతా 2లో...

## 23మంది మావోయిస్టులు లొంగుబాటు

- వీరిపై రూ.1.18 కోట్ల రివార్డ్
- లొంగిపోయిన వారిలో 9మంది మహిళలు
- సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్

2లో

## ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించాలి

- ఆయిల్ పామ్ సాగు రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేయాలి
- నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వివరాలు 2లో

## విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి
# రావొద్దు

- తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలి
- ఈ నివేదికపై ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు అవుతుంది
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని, తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. "ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా మిగతా 2లో...

## కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు

- కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే నీళ్లు ఆపుతున్నారు
- వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి
- మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయి?
- అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం.
- మాజీ మంత్రి హరీశ్‌రావు



**విశ్వంభర, సిద్దిపేట:** కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం కూలి పోయిందని ఊరికే బద్నాం చేస్తు న్నారని మండిపడ్డారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లా డారు. "వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు మిగతా 2లో...

## బస్తీ మే సవాల్ అంటాడు..
# తెల్లారితే పరార్ అవుతాడు

- సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క మాట మీద నిలబడరు
- సోనియాగాంధీ గారూ.. మీరిచ్చిన గ్యారంటీలను అమలు చేయాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- కాకునూరు గ్రామంలో మహిళలతో కలిసి సోనియాగాంధీకి పోస్ట్‌కార్డులు పోస్ట్ చేసిన కవిత



**విశ్వంభర, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు.. మరునాడే పరార్ అవుతాడు.." అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క కూడా మాట మీద నిలబడబోరని అన్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఎమ్మెల్సీ కవిత పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు మిగతా 2లో...

## కుర్చీ అంత ఈజీగా దొరకదు..
# చిక్కితే వదలొద్దు

- మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- డీకే శివకుమార్



**విశ్వంభర, బెంగళూరు:** కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై రాజకీయం రోజురోజుకీ వేడెక్కుతోంది. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నారు. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతు ల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిసారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. కుర్చీ దొరికితే వదలొద్దంటూ అధికార పీఠంపై తనకున్న ఆసక్తి గురించి ఆయన నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో న్యాయవాదుల సంఘం ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఇక్కడ చాలా మంది లాయర్లు సీట్లు ఖాళీగా ఉన్నా అందులో కూర్చోవట్లేదు. కానీ, మేమందరం మాత్రం ఓ కుర్చీ కోసం తీవ్ర పోరాటాలు చేస్తుంటాం. కుర్చీని సంపాదించడం అంత ఈజీ కాదు. ఒకవేళ దొరికితే మాత్రం ఆ అవకాశాన్ని వదులుకోవద్దు. అందులో కూర్చోవాలి. మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని కర్ణాటక డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలతో అక్కడున్నవారంతా నవ్వులు చిందించారు. అయితే, ఇందులో ఆయన అధికారం అనే పదాన్ని ఉపయోగించనప్పటికీ.. రాష్ట్ర రాజకీయాలను ఉద్దేశించే డీకే మిగతా 2లో...

చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా కుమారుడు రంగా అనూప్ రాజ్,గౌరీశెట్టి లక్ష్మీల వివాహ నిశ్చితార్థం వేడుకలు శనివారం రాత్రి శంషాబాద్ లోని క్లాసిక్ -3 కన్వెన్షన్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు వీ3న్యూస్ ఛానల్, ప్రజా విశ్వంభర దినపత్రికల చైర్మన్ డా.కాచం సత్యనారాయణ, ఆయన సతీమణి సుష్మ హాజరయ్యారు. విశ్వంభర, చైతన్యపురి





## బస్సు నడిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**విశ్వంభర, నల్లగొండ బ్యూరో:** మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బస్సు డ్రైవ్ చేస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. నేడు నల్గొండ జిల్లాలోని దండంపల్లిలో 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సైతం ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి డ్రైవర్ సీటులో కూర్చుకుని కొంతదూరం మిగతా 2లో...

www.vishvambhara.com తెలుగు దినపత్రిక ప్రజా విశ్వంభర అక్షరం సాక్షిగా...

(మొదటి పేజీ తరువాయి)

## అధిక శాతం వడ్డీ చెల్లింపులు కష్టం

రంగంతో పాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఉద్యోగులకు సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్ట్రానికి కంపెనీ లు వస్తాయని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్ నిర్మిస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్‌కు అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. అధిక శాతం వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుందని, తిరిగి చెల్లింపులు కష్టం అవుతోందని వివరించారు. వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపారు. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి

మంత్రి దామోదర్ రాజనర్సింహ కార్యకర్తలను కోరారు. ఆందోల్ ను ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఇక్కడ విద్య, వైద్య రంగాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని హెల్త్,ఎడ్యుకేషన్ ల హబ్ గా తీర్చిదిద్దామన్నారు. రోడ్ల అభివృద్ధికి కూడా ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి లబ్ధిదారులను గుర్తించి ఇంటింటికి వెళ్లి గత 18 నెలల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని కార్యకర్తలకు మంత్రి సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలు, మండలాలలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా కృషి చేయాలని కోరారు. రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణం, పాఠశాలలలో, ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నమన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్స్, సంక్షేమ హాస్టల్లో, జూనియర్, డిగ్రీ, నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కొత్తగా అడ్వాన్సు ట్రైనింగ్ ఇన్ ఇన్స్టిట్యూట్స్, డెవలప్మెంట్ సెంటర్లను స్కూల్లోనూ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కార్యకర్తలకు వివరించారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు, కార్పొరేషన్ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎంపి సురేష్ శెట్కార్ , సిలారపు త్రిష దామోదర్ రాజనర్సింహ, పీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, పీసీసీ సభ్యులు కిషన్, ఏఎంసీ చైర్మన్లు సుధాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, కచూర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు దిగంబర రావు, శేషారెడ్డి, రమేష్, నిమ్మ రమేష్ , బాలాజీ నర్సింహులు, పద్మనాభరెడ్డి, దశరథ్ , దుర్గారెడ్డి, పోలీసు కృష్ణ, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్తీ మే సవాల్ అంటాడు..

వేసి నివాళులర్పించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న ఎన్నికల హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగులు, వృద్ధులు, మహిళలు సహా ఇతర పింఛన్లు పెంచేలా సోనియాగాంధీ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా మోసం చేయడమే కాకుండా రెండు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు డబ్బులను ఎగవేసిందని మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నామనే పేరు చెప్పి ఉన్న బస్సుల సంఖ్య తగ్గించారని, ఉచిత బస్సు ఇవ్వాల్సిందేనని, అదే సమయంలో బస్సు ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క కాకునూరు గ్రామ మహిళలకే ఈ 18 నెలల్లో రూ 5 కోట్లు బాకీ పడ్డారని, మన ఇంటి ఆడబిడ్డలకు స్కూటీలు ఇప్పించేందుకు అందరూ ఉద్యమించాలని అన్నారు. కళ్యాణ లక్ష్మీ కింద రూ లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ జపం చేసుడు తప్ప రేవంత్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు కేసీఆర్ గారి హయాంలోనే 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేయకుండా పక్కనబెట్టారని ఆరోపించారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులో తట్ట మట్టి తియ్యకుండానే కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయలను అడ్వాన్స్ రూపంలో ఇచ్చారని, రూ.2 లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి ఆ పైసలు ఏం చేశారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఏం చేయకున్నా పర్వాలేదని, కానీ కేసీఆర్ పెట్టిన పథకాలను కొనసాగించాలని కోరారు. ముఖ్యంగా కేసీఆర్ పెట్టిన గురుకులాను దారుణంగా, అన్యాయం గా మార్చేశారని, గురుకులాల్లో బిడ్డలు చనిపోతున్నా ప్రభుత్వానికి పట్టింపులేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు సీమల రమేశ్, రూప్ సింగ్, ఆలకుంట హరి, కొట్టాల యాదగిరి, శివారెడ్డి, ముస్తఫా, బాలాజి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.


## బస్సు నడిపిన మంత్రి కోమటిరెడ్డి

వరకు బస్సును నడిపారు. అదే బస్సులో పొన్నం ప్రభాకర్, వేముల వీరేశంతో పాటు కొం దరు నాయకులు సైతం ఉన్నారు. మంత్రి బస్సు నడపటంతో దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. కోమటిరెడ్డిఅభిమానులువీడియోనుసోషల్‌మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు.

## విమాన ప్రమాదంపై అప్పుడే తుది

తుది నివేదిక కోసం వేచిచూద్దాం. ఈ కేసులో ఎన్నో టెక్నికల్ అంశాలు ఇమిడి ఉన్నాయి. అందుకే ఈ నివేదికపై ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు అవుతుంది" అని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. కాగా.. ఏఏఐబీ 15 పేజీలతో తాజాగా ప్రాథమిక నివేదికను సమర్పించింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ తెలిపింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చారని వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో తెలిపింది. ప్రమాదానికి ముందు విమానం కేవలం 32 సెకన్ల పాటు గాల్లో ఉన్నట్లు వెల్లడించింది. రన్‌వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని ఓ హాస్టల్ భవంతిపై విమానం కూలిపోయిందని నివేదిక వివరించింది. జూన్ 12న ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటనలో ఫ్లైట్‌లో ఉన్న 240 మంది ప్యాసింజర్లతో పాటు ఇతరులు ప్రాణాలు కోల్పోయారు.

## కుర్చీ అంత ఈజీగా దొరకదు..



ఇలా మాట్లాడారంటూ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచే డీకే, సిద్ధరామయ్యల మధ్య కుర్చీలాట మొదలైన సంగతి తెలిసిందే.
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపికపై హస్తం పార్టీ తీవ్ర కసరత్తు చేసింది. చివరకు సీనియార్టీ, ఇతరత్రా అంశాలను దృష్టి లోపెట్టుకొని సిద్ధరామయ్యను హైకమాండ్ ఎంచుకుంది. అయితే, రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని అప్పటినుంచే ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే దీనిపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై డీకే, సిద్ధరామయ్య ఇద్దరూ స్పష్టతనిస్తూనే ఉన్నా.. రాజకీయం మాత్రం రసవత్తరంగా మారింది. అయితే, సిద్ధరామయ్యను గద్దె దించితే పార్టీ రెండుగా చీలిపోతుందని అధిష్ఠానం భయపడుతోంది. అందుకే.. ఆయనను కొనసాగించేందుకే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

## అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గృహాలకు....

(మొదటి పేజీ తరువాయి)

వీటన్నిటికి పక్కా భవనాలు నిర్మించేందు కు వెంటనే స్థలా లు చూసి ప్రతిపాదనలు పంపించాల న్నారు.కులవృత్తులను కాపాడటంలో భాగంగా ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఈత చెట్లు,5 లక్షల తాటి చెట్ల ను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని, అలాగే కాటమయ్య రక్షణ కిట్లను ఉమ్మడి నల్గొండ జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకో వాలని , ఉమ్మడి నల్గొండ జిల్లాకు మరో 10 వేల రక్షణ కిట్లు ఇచ్చేందుకు ప్రభు త్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రహదారి భద్రతలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇదివరకే నల్గొండ దృష్టి పేరుపై మంచి కార్యక్ర మాలు నిర్వహి ంచారని,వీటిని వీటిని కొనసాగిస్తూ,అన్ని పాఠశాలలు,కళాశా లల్లో రోడ్డు భద్రత క్లబ్బులను ఏర్పాటు చేయాలని,జిల్లా కలె క్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విద్యా ర్థుల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 195 కోట్ల మంది మహిళలు 6500 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు.ఆర్టీసీలో 3035 కొత్త ఉద్యోగాలు ఇచ్చామని, హైదరాబాదులో కాలుష్యం తగ్గించేందుకుగాను ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నామని, త్వరలోనే 2,800 బస్సులు హైదరాబాద్లో తిరిగే ఏర్పాటు చేస్తున్నామని,నల్గొండ జిల్లాకు 77 ఈవి బస్సులను మంజూరు చేయగా,శనివారం సుమారు 40 బస్సులను ప్రారంభించడం జరిగిందని, మంత్రి వెల్లడించారు. నిజాం కాలం నాటి నార్కెట్పల్లి బస్ డిపోను దత్తత తీసుకొని డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తామని, వారం, పది రోజుల్లో రూటింగ్ ను సెట్ చేస్తామని,నార్కెట్పల్లి డిపోలో బస్సులను మూడింతలు పెంచి వారసత్వ సంపాదన కాపాడుతామని హామీ ఇచ్చారు. రానున్న కాలంలో పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ లో ఎలక్ట్రిక్ వాహనాల పద్ధతిని అమలు చేయనున్నమని,అలాగే ఎలక్ట్రిక్ వాహనాలు కొన్నవారికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదని చెప్పారు.రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే నిర్ణయం తీసుకొనున్నామని, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ లు చేయనున్నామని చెప్పారు.జిల్లా అటవీశాఖ,డిఆర్డిఓ,బీసీ సంక్షేమ శాఖలు సంయుక్తంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఈత, తాటివనాలను పెంచాలని తెలిపారు.రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ,మిర్యాలగూడ,నార్కెట్పల్లి బస్సులను పెంచాలని,బీసీ సంక్షేమ హాస్టల్లు,భవనాల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని,నకిరేకల్ బస్ డిపోను పటిష్టం చేయాలని కోరారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని, ముఖ్యంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు వేగం కన్నా ప్రాణముఖ్యం అనే నినాదాలను ప్రతి వాహనం వెనుక తప్పనిసరిగా రాయించాలని,డ్రైవింగ్ లైసెన్సులను ఇచ్చే సమయంలో కఠినంగా ఉండాలని,తప్పనిసరిగా వ్యక్తులు లేకుండా లైసెన్స్ ఇవ్వవద్దని,దండు మల్కాపూర్ లోని ఫిట్నెస్ సెంటర్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని, మన ఊరు-మనబడి కింద చేపట్టిన పాఠశాల,సంక్షేమ వసతి గృహాలను పూర్తిచేసి వినియోగం లోకి తేవాలని,అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.
పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టల్ భవనాలు,ప్రభుత్వ భవనాలను ఇవ్వాలని,దీని వలన అద్దె బాధ తప్పుతుందని అన్నారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కొందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ డిగ్రీ కళాశాల భవనంమార్చాలని,బీసీ సంక్షేమ హాస్టల్ కు మరమ్మతులు చేయించాలని,తన నియోజకవర్గం లోని కొన్ని రూట్ లకు కొత్త బస్సులను మంజూరు చేయాలని కోరారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పాత రోడ్లలోని పలు బస్సులను రద్దు చేయడం జరిగిందని,వాటన్నిటిని పునరుద్ధరించాలని, మిర్యాలగూడలోని బీసీ సంక్షేమ హాస్టల్ ను మార్చాలని కోరారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నకిరే కల్ నియోజకవర్గం బస్సులుపెంచాలని, ముంబై బస్సును పునరుద్ధరించాలని,అలాగే చిట్యాల బస్సు పునరుద్ధరించాలని,కేతేపల్లి మండలం మూసి గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రవాణా,బీసీ సంక్షేమ వసతి గృహాల విషయంలో జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో ఆరు రాష్ట్ర రహదారులు,ఒక జాతీయ రహదారి ఉందని,రహదారి భద్రతలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించామని,మారముల ప్రాంతాలకు ప్రత్యేక రూట్లను ఏర్పాటు చేయనున్నామని, ఈ సంవత్సరం ఈత ప్లాంటేషన్ పై ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నామని, కొన్ని హాస్టళ్లు 80 శాతం పూర్తయ్యాయని,నిధులు లేమీవల్ల ఆగిపోయాయని,వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ బస్సుల నిర్వహణ,కాటమయ్య రక్షణ కిట్లు,బీసీ సంక్షేమ వసతి గృహాలు, మహాత్మ జ్యోతిబా పాఠశాలల పై వివరించారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ రహదారి భద్రతపై తెలియజేయగా,జిల్లా ట్రాన్స్పోర్ట్ ఉప కమిషనర్ వాణి తమ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను తెలియజేశారు.
మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.అనంతరంమంత్రులు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కీట్లను పంపిణీ చేశారు .అంతకుముందు మంత్రులు, శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలో వనమహోత్సవం కింద మొక్కలను నాటారు.

## కాళేశ్వరం కూలిపోయిందని....

ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయి? రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం.కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

**సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉంది..** గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో కేసీఆర్ ముందుచూపుతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఎట్టకేలకు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి నీళ్లు అందించడంతో.. రైతులు కేసీఆర్ కృషిని గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసే ఈ ప్రాజెక్టు విలువ ఏంటో ఇప్పుడు అనుభవంలోకి వచ్చిందని చెప్పారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టు ఓ సజీవ సాక్ష్యమని పేర్కొన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు కూడా ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లోని కల్లు కాంపౌండ్లలో ఆకస్మిక తనిఖీలు

**నమూనాల సేకరించిన ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు**
**అనుమతి లేకుండా కల్లు దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు**
**శేరిలింగంపల్లి సిద్ధిక్‌నగర్‌లోని కల్లు కాంపౌండ్ సీజ్.. కేసు నమోదు**



**విశ్వంభర, హైదరాబాద్:** నగరంలో కల్తీ కల్లు మరణాలతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం కల్లు కాంపౌండ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మూడు బృందాలతో వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. అనుమతి లేకుండా కల్లు దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.మూసాపేట్, బాలానగర్, కైతలాపూర్ ప్రాంతాల్లోని కల్లు కాంపౌండ్లతోపాటు ముషీరాబాద్‌లో మూడు, కాచిగూడలో రెండు కల్లు డిపోల్లో తనిఖీలు నిర్వహించారు. ఆయా చోట్ల సేకరించిన నమూనాలను ల్యాబ్‌కు పంపించారు. శేరిలింగంపల్లి సిద్ధిక్‌నగర్‌లోని కల్లు కాంపౌండ్‌లో తనిఖీలు చేసిన అధికారులు.. అనుమతి లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. దుకాణాన్ని సీజ్ చేయడంతోపాటు యజమానిపై కేసు నమోదు చేశారు.

## 23మంది మావోయిస్టులు లొంగుబాటు

**వీరిపై రూ.1.18 కోట్ల రివార్డ్ – లొంగిపోయిన వారిలో 9మంది మహిళలు**
**సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్**

**విశ్వంభర, చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో వరుస లొంగుబాట్లతో మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగులుతోంది. సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట శనివారం 23 మంది మావోయిస్టులు లొంగిపోయారు. శుక్రవారం నారాయణపూర్ జిల్లాలో ఎస్పీ రాబిన్‌సన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. సుక్మా జిల్లాలో లొంగిపోయిన 23 మందిపై రూ.1.18 కోట్ల రివార్డ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన వారిలో 9మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గృహాలను నిర్మిస్తుందని ఆ రాష్ట్ర హోంమంత్రి విజయ శర్మ ప్రకటించారు. నక్సలిజం.. చాలామందిని వారి కుటుంబాలకు దూరం చేయడమే కాకుండా తండ్రి అయ్యే ఆనందం కూడా కోల్పోయేలా చేస్తుందని హోంమంత్రి ఆక్షేపించారు. ఉద్యమంలో ఉండి స్టెరిలైజేషన్ చేయించుకున్న వారు జనజీవన స్రవంతిలోకి వస్తే.. ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులు అయ్యే అవకాశం కల్పిస్తామన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉంటున్న యువతి, యువకులకు అవసరమైతే సామూహిక వివాహాలు జరిపిస్తామని మంత్రి వెల్లడించారు. సుక్మా జిల్లా మాజీ కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్‌ను కిడ్నాప్ చేసిన ఘటనలో కీలక పాత్ర వహించిన మావోయిస్టు నేత లోకేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు.



## ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించాలి

**ఆయిల్ పామ్ సాగు రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేయాలి**
**నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలి**
**ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తాం**
**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**విశ్వంభర, కొణిజర్ల:** ఆదాయం వచ్చే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురంలో నిర్వహించిన 'మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్' ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఆయిల్ పామ్ సాగు విషయంలో రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలన్నారు. రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని మంత్రి తుమ్మల చెప్పారు. భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా వక్క మొక్కలు నాటామని తెలిపారు. మే నెలలో కురిసిన వర్షాలతో పంటసాగు ప్రారంభించిన రైతులకు ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు నేడు విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలి**
**పనులు గడువులోగా పూర్తికాకపోవడంతో అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి**
**పరిహారం, పునరావాస ప్రక్రియను పారదర్శకంగా, సున్నితంగా నిర్వహించాలి**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**విశ్వంభర, హైదరాబాద్:** నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణ, సహాయ – పునరావాస పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. జిల్లా స్థాయిలో సమన్వయం ఎంతో ముఖ్యమని.. పనుల పురోగతికి



ఆటంకంగా మారిన సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి స్థాయిలోనూ పనులు సాఫీగా జరగాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరాతీసిన మంత్రి ఉత్తమ్.. ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమన్నారు. "చాలా కాలంగా భూసేకరణలో జాప్యం కారణంగా గడువులోగా పనులు పూర్తికావడం లేదు. అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించేందుకు భూ యజమానులు తదితరులతో సంప్రదింపులు జరపాలి. పరిహారం, పునరావాస ప్రక్రియను పారదర్శకంగా, సున్నితంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఆలస్యం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో పాటు చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తద్వారా పనులకు ఆటంకం కలుగుతుంది. కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే కీలకమైన పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ ప్రాజెక్టుల పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కాలువ లైనింగ్ మొదలు సొరంగాల వరకు ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని అధికారులను ఉత్తమ్ ఆదేశించారు.

# తెలంగాణ అస్థిత్వాన్ని చెరిపివేయగల శక్తి ఎవరికి లేదు: జూలూరి గౌరీ శంకర్

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ స్వీయ రాజకీయ అస్థిత్వంపై దాడి చేయగలరమో గాని, దాన్ని చెరిపివేయగల శక్తి ఎవరికి లేదని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వికాసా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ అస్థిత్వం సవాళ్లు- కర్తవ్యాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జూలూరి గౌరీ శంకర్ మాట్లాడుతూ... తెలంగాణ స్వీయ రాజకీయ అస్థిత్వ పునాదితోనే ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఉద్యమం సమయంలో అస్థిత్వంపై దాడి చేసిన వారే రూపాలు మార్చుకొని దాడి చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ వీసీ కుసుంబ సీతారామరావు మాట్లాడుతూ... తెలంగాణ రాజకీయ అస్థిత్వం నేడు ప్రమాదంలో పడిందన్నారు. తెలంగాణలో ద్రోహులు ఎక్కడ ఉన్నా జన్మంతా శనేనని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఆయన వెనుక ఉండి నడిపిస్తున్న మోడీ వారికి డోలు కొడుతున్న ఇంటి ద్రోహులు ఉన్నంత కాలం మనకు కొట్లాట తప్పదన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు నందిని సిధ్ధారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ బ్యాచ్ అని ముద్రవేసి మాట్లాడాకుండా



చేయడం కొందరికి నామినేట్ పదవులు ఆశ చూపి విస్మరించడం జరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పునరుద్దరణ జరుగుతుందనే భ్రమలో వారు ఉన్నారని అన్నారు. తెలంగాణ అస్థిత్వంపై వేముల పల్లి రాధాకృష్ణ ఇప్పుడిప్పుడే తెలంగాణ ఆంధ్రా అనే భావనను ప్రజలు మరచిపోతున్నారని అంటున్నాడని ప్రజలు ఎప్పుడు మరిచిపోరని అన్నారు. వీళ్ళ ఆలోచన చూస్తేంటే భారతపటం నుంచి తెలంగాణ మాయమవుతుందని అనుకుంటున్నారని అన్నారు. ప్రాంతీయ చైతన్యంతోనే తెలంగాణ సాధించుకున్నామని తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవరం ఉందన్నారు. కేంద్ర సమాచార శాఖ మాజీ కమీషనర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ... పార్టీలు, పత్రికలు విడివిడిగా మారిపోయాయని అందుకే తెలంగాణ ఉనికి, అస్థిత్వం దెబ్బ తింటుంది అన్నారు. ప్రముఖ పాత్రికేయులు పి. వేణు గోపాలస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు గోరేటి వెంకటన్న, దేశపతి శ్రీనివాస్, సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్, చెల్లా శ్రీనివాస్, రచయిత్రి దంటు కనక దుర్గ, సామాజిక విశ్లేషకులు పంజుబుల శ్రీశైలెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మోడీ ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనలో విఫలం : విజయ రాఘవన్

**విశ్వంభర, హైదరాబాద్:** సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా శనివారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ రాఘవన్ మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనలో విఫలం అయ్యింది. మోడీ పాలనలో సామాన్యుల జీవన ప్రమాణాలు దిగజారాయి. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మార్కెట్ పై ప్రభుత్వం జోక్యం చేసుకోవడం లేదు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తున్నది. పేదలపై భారాలను మోపుతున్నది. కార్పొరేట్ సంస్థలు బీజేపీ కి ఎన్నికల సమయంలో సహకారం అందిస్తున్నాయి. జీఎస్టీ విధానం పేదలకు అనుకూలంగా లేదు. నిత్యావసర వస్తువులపై జీఎస్టీ అధికంగా ఉంటున్నది. కార్పొరేట్ పన్నును మాత్రం కేంద్రం తగ్గించింది. సంపన్నులకు ఉపయోగ పడే విధానాలని అవలంబిస్తున్నది. లేబర్ కోడ్ లని అమలు చేయాలని చూస్తున్నది. కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9న దేశ వ్యాప్త సమ్మెకు కార్మికులు, రైతులు, కూలీల నుంచి మంచి స్పందన వచ్చింది. బ్రిక్స్ సమావేశం తర్వాత భారత్ పై అమెరికా సుంకాలను మరింత పెంచింది. ఎంఎస్ ఎంఈ పై తీవ్ర ప్రభావం పడింది. వ్యవసాయ వస్తువులపైన సుంకాలు విధిస్తున్నది. రైతులపై భారం పడుతున్నది. అమెరికా విధిస్తున్న టారిఫ్ లపై భారత ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి. భారత ప్రజలు, పారిశ్రామిక వేత్తలు నష్టపోకుండా ఉండేలా వారికి భరోసా కల్పించేలా కేంద్రం ప్రకటన చేయాలి. అమెరికా విధిస్తున్న టారిఫ్ లని వ్యతిరేకంచాలి.అమెరికా టారిఫ్ పైనైనా స్పష్టమైన విధానాన్ని ప్రకటించింది. అదే తరహా లో మోడీ ప్రభుత్వం స్పందించాలి. అమెరికాకు అనుకూలంగా ట్రంప్ టారిఫ్ లని పెంచారు. భారత ప్రజల మనోభావాలకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. దేశంలో మానవ హక్కులపై దాడి జరుగుతున్నది. మైనారిటీ లపై బీజేపీ దాడి చేస్తున్నది. కేంద్ర మంత్రులు కొందరు విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు.అస్సాం, బెంగాల్ లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయి. పౌరసత్వం నిరూపించుకోవాలని చెప్తున్నారు. మావోయిస్టుల రాజకీయ విధానానికి మేం మద్దతు ఇవ్వడం లేదు. కానీ మావోయిస్టులను అంతమొందిస్తామని ప్రకటించడం మానవ హక్కులను




ఉల్లంఘించడమే అవుతుంది. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు ఆ ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారు .రాజ్ భవన్ లు ప్రత్యామ్నాయ సచివాలయాలు గా మారుతు న్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదు. కేరళ లో నాణ్యమైన విద్య అందిస్తున్నాం. 12 విశ్వవిద్యాలయాలు ఉంటే 11 వర్సిటీలకు వీసీలు లేరు. గవర్నర్ నియమించడం లేదు. వర్సిటీలకు ఛాన్సలర్ గా ఉన్న గవర్నర్ అప్రజా స్వామీకం గా వ్యవహరిస్తున్నారు. అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు. బీహార్ లో ఓట్లను తొలగిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు. ఆధార్, రేషన్ కార్డులను పరిగణలోకి తీసుకోవడం లేదు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ చూస్తున్నది. కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానా లపై ఐక్య ఉద్యమాలు నిర్మించాలి. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్వతంత్రంగా ఉద్యమాలు నిర్వహిస్తాం. రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర కమిటీ చర్చించి కార్యాచరణ ను రూపొందిస్తుందని అన్నారు.రాఘవులు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు మాట్లాడుతూ అమెరికా ఒత్తిడికి మోడీ ప్రభుత్వం లొంగితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. దక్షిణ తెలంగాణలో సోయా పంట కీలకంగా ఉంది.అమెరికా సుంకాల కు మోదీ ప్రభుత్వం లొంగిపోతే పంటలు, పాల ఉత్పత్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కార్ల వ్యాపారం, ఫార్మా ఇండస్ట్రీ నష్టపోయే ప్రమాదం ఉంది. అమెరికా సుంకాలకు మోడీ ప్రభుత్వం లొంగిపోయే ఆలోచనలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుపైన రేవంత్ రెడ్డి ముందుకు రావాలి. రాష్ట్ర సమస్యలపై డిల్లీకి వెళ్లి ప్రభుత్వ పెద్దలను కలుస్తున్న రేవంత్ రెడ్డి ఈ అంశాలను లేవనెత్తాలి. పని గంటలను పెంచే విధంగా బీజేపీ ప్ర జిత్వం ప్రయత్నం చేస్తోంది. తెలంగాణలో 8 గంటల పని దినాలను 10 గంటలకు పెంచుతూ రేవంత్ సర్కార్ 282 జీవో తీసుకు రావడం దురదృష్టకరం. అమెరికాను పొగడటమే కాదు దాని వల్ల జరుగుతున్న నష్టాన్ని ముఖ్యమంత్రి గ్రహించగలగాలి.జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కల్తీ కల్లు ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలి, బసవతారకం నగర్ లో పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గం. 40 ఏండ్ల నుంచి ప్రజలు అక్కడ నివాసం ఉంటున్నారు. అధికారంలోకి రాకముందు బసవతారక్ నగర్ లో ఇండ్లు నిర్మిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఇండ్లు కూల్చడం ఏంటి..?ప్రజల వ్యతిరేక విధానాలను ప్రభుత్వం మానుకోవాలి. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే భవిషత్ పోరాటాలకు సిద్ధం అవుతాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. 42 పర్సెంట్ రిజర్వేషన్లు అమలు చేసి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో ఉంటాం.బలం ఉన్న దగ్గర ఒంటరిగా పోటీ చేస్తాం అన్నారు.ప్రెస్ మీట్ లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, టి జ్యోతి పాల్గొన్నారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ మార్క్

**స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం**
**బీసీ రిజర్వేషన్ల పై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదం**
**కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు చేసినపుడు కవితా లిక్కర్ స్కాంలో ఊసలు లెక్కపెడుతున్నారు**
**తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి కట్టబెట్టారు?**
**బీసీల పట్ల బీజేపీ చిత్త శుద్ధి ఏంటో తేలిపోయింది.**
**ఎవరు దొంగలు? ఎవరు హీరోలు? అన్నది తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు.**
**టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**




**విశ్వంభర, హైదరాబాద్ :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. దేశ చరిత్రలోనే బీసీలకు అత్యధికంగా రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన స్పష్టం చేశారు.శనివారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, ఇది సామాజిక న్యాయానికి నాంది పలికే చారిత్రాత్మక ఆర్డినెన్స్. ఈ మైలురాయి నిర్ణయాన్ని ఆవిష్కరించిన సమయంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ఉండటం నా జీవితంలో అదృష్టంగా భావిస్తున్నా" అని ఆయన తెలిపారు. బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ, గతంలో తానే కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌ను విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్సీ కవితపై కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ మహేష్ గౌడ్, "బీఆర్ఎస్‌లో దెయ్యాల పీడ ఉందా? లేక దెయ్యాలే పనిచేస్తున్నాయా? కవిత సూటిగా చెప్పాలి. ఆమె ఏ పార్టీకి చెందినవారో ప్రజలకు అర్థం కావడం లేదు. కాంగ్రెస్ ప్రకటించిన రిజర్వేషన్లపై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదం" అని వ్యాఖ్యానించారు."రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి పులి కావదు. బీఆర్ఎస్‌లో నైతికత ఉండి ఉంటే, కవిత ఇప్పటివరకు రాజీనామా చేసి ఉండాల్సింది. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సమయంలో ఆమె లిక్కర్ స్కామ్ ఊసులు లెక్కపెడుతున్నారు" అంటూ ఆమె తీరుపై సెటైర్లు వేసారు. బిఆర్ఎస్ హయంలో కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వ అన్ని బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని కవితకు గుర్తు చేశారు.బీజేపీకి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవిని బీసీ నేతకు ఇవ్వకుండా అగ్రవర్ణ వ్యక్తికి కట్టబెట్టినప్పుడే ఆ పార్టీ చిత్త శుద్ధి తేలిపోయింది. బీసీలు ఇప్పు డు వారి వాటా వారు అడిగే స్థాయికి వచ్చారు" అని చెప్పారు .కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నదని స్పష్టం చేసిన మహేష్ గౌడ్, "బీసీ రిజర్వేషన్లు సాధ్యం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే.ఈ విజయాన్ని సాధించేందుకు రాహుల్ గాంధీ ఆశయమే ప్రధాన కారణం. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రు లకు ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు."కాంగ్రెస్ పార్టీ మా చాంపి యన్,మా హీరో రాహుల్ గాంధీ.మేమంతా రాహుల్ సైనికులం" అంటూ అభిమానం వ్యక్తం చేశారు.ఇక ఎవరు దొంగలు? ఎవరు హీరోలు?అన్నది తెలంగాణ ప్రజలు గమని స్తున్నారనీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలుకు తాము ఎంతగా కట్టుబడి ఉన్నామో ప్రతి ఒక్కరికీ తెలుసునన్నారు.

# కుబేర సిల్క్స్‌ను ప్రారంభించిన సినీ తార ఐశ్వర్య రాజేష్





**విశ్వంభర, ఎల్బీనగర్:** ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన కుబేర సిల్క్స్ బట్టల షోరూంను సినీ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ ,ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,తల్లోజు ఆచారి,మాజీ ఎమ్మెల్యే గురక జయపాల్ యాదవ్,తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, పర్యాటక శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా లు హాజరై ప్రారంభించారు.పట్టు, కంచిపట్టు, ధర్మవరం,గద్వాల్, కాటన్ సిల్క్స్ తో పాటు ఎన్నో రకాల నూతన కలెక్షన్స్ అందుబాటులో ఉంటాయని కుబేర సిల్క్స్ యాజమాన్యం శ్యాంసుందర్,గార్లపాటి శ్రీనివాస్ లు తెలిపారు.స్పిన్ విల్, లక్కీ డ్రా, వన్ ప్లస్ వన్ ఆఫర్స్, గోల్డ్, సిల్వర్ కాయిన్స్ ఆఫర్లు కస్టమర్లకు అందించడం జరుగుతుందన్నారు. నాణ్యతలో రాజీ లేకుండా ఎన్నో రకాల పట్టు వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కుబేర సిల్క్స్ ప్రారంభోత్సవానికి హాజరైన కల్వ సుజాత గుప్త

**విశ్వంభర, ఎల్బీనగర్:** కర్మన్ ఘాట్ లో కుబేర సిల్క్స్ ప్రారంభోత్స కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత గుప్త. ఈ సందర్భంగా కుబేర సిల్క్స్ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపారం దినదిన అభివృద్ధి చెంది ఇంకెన్నో బ్రాంచ్ లు స్థాపించాలని ఆకాంక్షించారు. కస్టమర్ లకు అందుబాటు ధరలు ఉన్నాయని తెలిపారు.




# కుబేర సిల్క్ చైర్మన్‌కు శ్యాంసుందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన డా.కాచం



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ లో "కుబేర సిల్క్" ప్రారంభోత్సవం సందర్భంగా కుబేర సిల్క్స్ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్‌కు శుభాకాం క్షలు తెలిపిన వీ3న్యూస్ ఛానల్, ప్రజా విశ్వంభర దినపత్రిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్తా. ఈ సందర్భంగా శ్యాంసుందర్.. సత్యనారాయణ గుప్తకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి ఉపేందర్, కొత్త రవి , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆర్థిక చేయూత




**విశ్వంభర, హైదరాబాద్:** వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల వేదిక అయిన అవోపా బ్యాంక్ మెన్ చాప్టర్, హైదరాబాద్ గత మూడు దశాబ్దాల నుండి పలు సేవాకార్యక్రమాలు స్వచ్ఛందంగా చేపడుతోందికుటీర్ గా పేరొందిన వృద్ధాశ్రమాన్ని నిర్వహించడం, ఎమ్ సెట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించడం, వివాహ పరిచయ వేదికలను నిర్వహించడం, పేద వైశ్యవిద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సహించడం ఈ సంస్థ సేవల్లో ప్రముఖంగా పేర్కొనవచ్చు.ఆ సంస్థ అధ్యక్షులు పి. వి. రమణయ్య గారి అభ్యర్థన మేరకు - ప్రముఖ పారిశ్రామికవేత్త, వితరణశీలి, సంఘసేవకుడు, సీల్ వెల్ కార్పొరేషన్ అధినేత అయిన శ్రీ బండారు సుబ్బారావు వైశ్యవిద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడానికి పెద్దమనసుతో అంగీకరించారు.అందులో భాగంగా సుబ్బారావు సహకారంతో జంటనగరాల్లో ఇంజనీరింగ్ 2,3,4 సంవత్సరములువిద్యనభ్యసిస్తున్న, తెల్ల రేషన్ కార్డు కలిగి, కళాశాల ఫీజు చెల్లించుకోలేని 10 మంది విద్యార్థులు ఒక్కొక్కరికి 20,000 చొప్పున అందజేయ బడుతుంది. గత సంవత్సరం కూడా వీరు పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూత నందించడం అభినంద నీయం.నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం భూరి విరాళం ప్రకటించిన సందర్భంగా జరిగిన సమావేశంలో బ్యాంక్ మెన్ చాప్టర్ అధ్యక్షులు పి.వి.రమణయ్య వారితో పాటుగా కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అర్హత గలిగిన వైశ్యవిద్యార్థులు బండారు సుబ్బారావు సౌజన్య స్కాలర్షిప్‌కు జూలై 25వ తేదీ లోపుగా అప్లికేషన్ దరఖాస్తు చేసుకునే నిమిత్తం బ్యాంక్ మెన్ చాప్టర్ అధ్యక్షులు పి. వి. రమణయ్యని 94419 28528 నంబరులో వెంటనే సంప్రదించగలరు.

www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర

# మానవీయ విలువల 'అశ్రుస్వరం'

కవిత్వం అనేది ఒక ప్రత్యేకమైన సాహిత్య కళా రూపం, ఇది రమ్యమైన పదజాలం, నిర్మాణం, శబ్ద విన్యాసాల ద్వారా గంభీరతను, భావోద్వేగాలను, అందాన్ని సాధారణ గద్యాన్ని మించిన స్థాయిలో ప్రదర్శిస్తుంది." అంటారు ఫార్బ్రిక్ మార్మే. అరుదైన వస్తువులను సైతం తమ శబ్ద చమత్కారాలతో అందమైన కవిత్వంగా రాయటం కొందరికి మాత్రమే సాధ్యం . ఆ కొందరులో ముందుండే వారు ప్రముఖ సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పెద్దిరెడ్డి గణేష్ వృత్తిరీత్యా బ్యాంక్ ఎండి, వ్యాపారవేత్త. ప్రవృత్తి రీత్యా కవి, రచయిత, చరిత్రకారులు, శాస్త్రీయ సంగీతాభిమాని. బహుముఖ ప్రజ్ఞ గలిగిన గణేష్ "మనమ్ వికాస వేదిక" ను స్థాపించి ప్రతియేడు త్యాగరాజ ఉత్సవాలను, జానపద కళా ఉత్సవాలను, కవిరాజ్ కవి సమ్మేళనం నిర్వహిస్తుంటారు. స్థానిక కవులకు మార్గ నిర్దేశనం చేయడంతో పాటు ప్రముఖ కవులు కళాకారులను పురస్కారాలతో గౌరవిస్తున్నారు. తమ సంస్థ ద్వారా శ్రీ గొల్లపూడి మారుతీరావు గారి ఎలిజీలు, పారిశ్రామికుడు (కీ. శే. మీలా సత్యనారాయణ గారి జీవిత చరిత్ర ), సూర్యాపేట జిల్లా చరిత్ర లాంటి పుస్తకాలను ప్రచురించి సాహితీ లోకానికి అందుబాటులోకి తెచ్చారు. గొల్లపూడి గారు రాసిన "పిడికెడు ఆకాశం " నవలను తెలుగులో మొట్టమొదటి ఆడియో నవలగా విడుదల చేసి చరిత్ర సృష్టించారు. అలాగే సినిమా ఇండస్ట్రీ కూడా చేయలేని గానగంధర్వులు శ్రీ ఎస్పీ బాలసుబ్రమణ్యం గారి సంస్మరణ సభను కూడా వీరు ప్రతియేడు నిర్వహిస్తున్నారు. వీరి రచనా వ్యాసంగాన్ని పరిశీలిస్తే 1982 నుండి కవిత్వం రాస్తున్నా... 2010లో తొలి రచనగా "గాన గాత్రం " కవితా సంపుటిని గాన గంధర్వులు శ్రీ ఎస్పీ బాలసుబ్రమణ్యం గారిని సూర్యాపేటకు రప్పించి వారికి అంకితోత్సవం ఘనంగా నిర్వహించి నభూతో నభవిష్యత్ అన్న చందంగా సభను నడిపించారు. అలా బాలు గారిని చూసే అదృష్టం సూర్యాపేట వాసులకు కల్పించారు.

ఆ సభకు సినీ దిగ్గజాలు గొల్లపూడి మారుతిరావు గారు, తనికెళ్ల భరణి గారు, సుద్దాల అశోక్ తేజ లాంటి వారు ఆహ్వానితులుగా ఉన్నారు. వీరి గానగాత్రం కవిత్వం పై ప్రముఖ రచయిత సౌభాగ్య " పాటే ప్రాణమైన పెద్దిరెడ్డి గణేష్ తన్మయ కవిత్వం" పేర సమీక్ష రూపంలో ఒక పుస్తకాన్నే వెలువరించారు. అశ్రుస్వరం కవిత్వం మానవీయ విలువల సమాహారం. కుటుంబ విలువలు, స్నేహం, మాతృభూమి పట్ల మమకారం వీరి కవిత్వంలో అంతర్లీనంగా ప్రవహించే అంశాలు. అశ్రు స్వరంలోని మూడు కవితల ఆధారంగా పెద్దిరెడ్డి కవిత్వ రసస్ఫూర్తిని చాటటం ఈ వ్యాసం ఉద్దేశం. 'అతను వచ్చినపుడు' కవిత తనికెళ్ల భరణి గారు ఈ కవి ఇంటికి వచ్చినప్పుడు కలిగిన అనుభూతిని గొప్పగా ఆవిష్కరిస్తారు. తనికెళ్ల భరణి ఒక కళాకారుడిగా, కవిగా, నటుడిగా, రచయితగా తెలుగు సమాజంపై చూపిన ప్రభావాన్ని ప్రకృతి మరియు మానవ భావాలతో మేళవించి కవి అద్భుతంగా వర్ణిస్తాడు. భరణి గారి రాకతో ప్రకృతి (మొక్కలు, పుష్పాలు) మరియు మానవులు (ముఖాలపై నవ్వులు) ఉత్తేజితమవుతాయి. ఇది ఆయన కళాత్మక ప్రభావాన్ని సూచిస్తుంది.ఆయన తన కీర్తిని గుమ్మం వద్ద వదిలేసి, సాదాసీదాగా ఇంట్లోకి అడుగు పెడతారని కవి చెబుతాడు, ఇది భరణి గారి వినయాన్ని, ఆధ్యాత్మిక స్వచ్ఛతను సూచిస్తుంది.




ప్రకృతి మరియు మానవ భావాలను ఒకదానితో ఒకటి ముడివేస్తూ, భరణి గారి సమగ్ర ప్రభావాన్ని కవి చిత్రిస్తాడు.

పెద్దిరెడ్డి కవిత్వంలోని భాష అత్యంత సౌందర్యాత్మకంగా, సంగీతాత్మకంగా ఉంది. తెలుగు సాహిత్యంలో ప్రకృతి చిత్రణలు, భావోద్వేగాలను వ్యక్తీకరించే సంప్రదాయాన్ని అనుసరిస్తూ, ఈ కవిత ఆధునిక సందర్భంలో భరణి గారిని స్తుతిస్తుంది. ఈ కవితలో ఆయన వినయం, ఆధ్యాత్మికత (శివ, పార్వతి భక్తుడిగా ఆయన గుర్తింపు), సామాన్య స్పర్శను కవి సమర్థవంతంగా ఆవిష్కరిస్తాడు.

గుమ్మం వద్ద చెప్పులు, కీర్తిని వదిలివేయడం అనేది భారతీయ సంస్కృతిలో గృహంలోకి ప్రవేశించే సంప్రదాయాన్ని, వినయాన్ని సూచిస్తుంది. ఇంటి ముందు తోట, డాబా మెట్లు వంటివి తెలంగాణ సాంస్కృతిక నేపథ్యాన్ని ప్రతిబింబిస్తాయి. కవిత భరణి గారిని ఒక దైవీక వ్యక్తిగా చిత్రిస్తుంది. ఆయన రాకతో ప్రకృతి, మానవులు ఉత్తేజితమవడం ఆయన కళాత్మక ప్రభావాన్ని సూచిస్తుంది. "మా ముఖం పైన నవ్వులుగా విరబూస్తాయి" అనే పంక్తి ఆయన సినిమాలు, నాటకాలు, కవితల ద్వారా ప్రేక్షకుల హృదయాల్లో ఆనందాన్ని, స్ఫూర్తిని నింపే సామర్థ్యాన్ని చాటుతుంది. "స్వచ్ఛ ధవళంగా" అనే వర్ణన ఆయన ఆధ్యాత్మిక, కళాత్మక స్వచ్ఛతను ఉద్ఘాటిస్తుంది. పెద్దిరెడ్డి గణేష్ రాసిన 'అమ్మాయి అమెరికా వెళ్ళిపోయాక' కవిత తన కూతురు అమెరికా వెళ్ళిపోయిన సందర్భంలో తల్లిదండ్రులు అనుభవించే భావోద్వేగాలను, వియోగ బాధను, ఇంటి శూన్యతను హృదయస్పర్శిగా వ్యక్తీకరిస్తుంది. ఈ కవితలో భావనాత్మక లోతు, సరళమైన భాష, సహజమైన భావవ్యక్తీకరణ కనిపిస్తాయి. కవిత ఆరంభంలోనే "దిగులు మేఘాల మధ్య మా అమ్మాయి ఎక్కిన విమానం గాల్లోకి ఎగిరే ఉంటుంది" అనే పంక్తి ద్వారా కూతురు దూరం వెళ్ళిపోతున్న సందర్భాన్ని చిత్రీకరిస్తుంది. "దిగులు మేఘాలు" అనే ఉపమానం తల్లిదండ్రుల మనసులోని దిగులు, ఆందోళన, విచారాన్ని సూచిస్తుంది. విమానం గాల్లోకి ఎగరడం కూతురు దూరమవుతున్న భౌతిక దృశ్యాన్ని సూచిస్తుంది, అదే సమయంలో "కన్నీళ్లలో తేలే తెప్పలై" అనే వర్ణన తల్లిదండ్రుల ఆంతరంగిక బాధను, నిస్సహాయతను తీవ్రంగా వ్యక్తం చేస్తుంది. ఈ విరుద్ధ చిత్రణ (విమానం ఎగరడం %జం% కన్నీళ్లలో తేలడం) కవితకు భావోద్వేగ బలాన్ని జోడిస్తుంది.

"తాళం తీసి తలుపు తెరవగానే గడియారం తప్ప, గదులన్నీ మూగనోము పట్టాయి" అనే పంక్తి ఇంటిలోని శూన్యతను, నిశ్శబ్దాన్ని అత్యంత సమర్థవంతంగా వర్ణిస్తుంది. గడియారం యొక్క శబ్దం ఒక్కటే మిగిలిన ఈ చిత్రణ ఇంటి జీవం కూతురు లేకపోవడంతో ఎలా మారిపోయిందో సూచిస్తుంది. "మూగనోము" అనే పదం ఇంటి నిశ్శబ్దాన్ని మాత్రమే కాక, ఆ ఇంటిలో నివసించే వారి మనసులోని నిశ్చలతను కూడా పరోక్షంగా సూచిస్తుంది. ఈ వర్ణన సామాన్య జీవన సన్నివేశాన్ని ఉపయోగించి లోతైన భావాన్ని ఆవిష్కరిస్తుంది.

వాక్ టూ స్కూల్ రన్ టూ హోమ్ కవితలో తాతయ్య మనుమరాలు పాఠశాలకు వెళ్లే సమయంలో అనుభవించే విషాదం, ప్రేమ మరియు వియోగ భావాలను సరళంగా, ఆర్ద్రంగా వ్యక్తం చేశారు. కవితలో మనుమరాల అడుగును వ్యోమగామి మొట్టమొదటి అడుగుతో పోల్చడం వలన ఈ క్షణానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇచ్చారు.తాతయ్య మనసులోని బాధను, మనుమరాలు ఉత్సాహాన్ని విరుద్ధంగా చిత్రీకరించడం వలన భావోద్వేగ లోతును పెంచారు.

పెద్దిరెడ్డి గణేష్ రచించిన ఈ కవిత తాతయ్య మనుమరాలు పాఠశాలకు వెళ్లే సమయంలో అనుభవించే మిశ్రమ భావాలను వ్యక్తం చేస్తుంది. మనుమరాలు బస్సు ఎక్కుతున్నప్పుడు తాతయ్య విషాదంగా, కన్నీరు పెట్టుకుంటూ చూస్తాడు, కానీ "వెళ్ళమ్మా వెళ్ళు" అంటూ సాగనంపడంతో మనుమరాలు ఉత్సాహంగా ముందుకు వెళ్తుంది. ఈ విరుద్ధత కవితకు భావోద్వేగ బలాన్ని జోడిస్తుంది. కవితలో "చంద్రునిపై మొట్టమొదటిసారి పాదం మోపే వ్యోమగామి కదలిక" వంటి ఉపమానాలు మనుమరాలు అడుగుకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తాయి. అలాగే, "దీనమైన చూపు" వంటి వర్ణనలు తాతయ్య మనసులోని బాధను తీవ్రంగా వ్యక్తం చేస్తాయి. మనుమరాలు పాఠశాలకు వెళ్లే సందర్భం ఈ కవితకు సామాజిక సందర్భాన్ని జోడిస్తుంది. తాతయ్యలు తమ మనుమలు మనుమరాళ్లను చూసి బాధపడే అంశం తెలుగు సంస్కృతిలో సర్వసాధారణంగా కనిపిస్తుంది. ఈ కవిత ప్రవాస జీవనం, కుటుంబ బంధాల విషయంలో సమాజంలోని భావోద్వేగాలను ప్రతిబింబిస్తుంది.

పెద్దిరెడ్డి గణేష్ రాసిన అశ్రు స్వరం కవిత ఈ పుస్తకానికి తలమానికమైనది. ఈ కవిత కద్రి గోపాలనాథ్‌కు అంకితం ఇవ్వడం అత్యంత సముచితం. సెక్సాఫోన్‌ను కర్ణాటక శాస్త్రీయ సంగీతంతో సమన్వయం చేసిన కద్రి గోపాలనాథ్ గొప్పతనాన్ని, ఆయన సంగీతం హృదయాలను ఆకర్షించే శక్తిని కవి అత్యంత భావోద్వేగంతో, సున్నితమైన భాషలో వర్ణించారు. కవితలోని సాహిత్యం, భావన, ఇమేజరీ, భాషా సౌందర్యం గురించి క్రింద సమీక్షించడం జరిగింది. కవితలో కద్రి గోపాలనాథ్ సంగీతం యొక్క ప్రభావం అద్భుతంగా చిత్రీకరించబడింది. "సుస్వర సంగీత ఝరి", "మెరుపు చినుకులు", "తాదాత్మ్య మైకం" వంటి వర్ణనలు సంగీతం యొక్క లోతైన భావోద్వేగ ప్రభావాన్ని సమర్థవంతంగా వ్యక్తీకరిస్తాయి. ఈ వర్ణనలు పాఠకుడిని సంగీతంలోని మాయలో మునిగేలా చేస్తాయి. కవితలోని దృశ్యాత్మక చిత్రణ అత్యంత ఆకర్షణీయంగా ఉంది. "చీకటి చిక్కబడుతున్న ఓ సాయంత్రం", "నక్షత్రాల పైనుండి మెరుపు చినుకులు" వంటి పదబంధాలు పాఠకుడి మనసులో ఒక సుందరమైన దృశ్యాన్ని సృష్టిస్తాయి. సంగీతాన్ని ప్రకృతి శక్తులతో పోల్చడం ద్వారా కవి సంగీతం యొక్క సార్వత్రికతను, దాని అనంతమైన శక్తిని సమర్థవంతంగా తెలియజేశారు.

కవితలో సెక్సాఫోన్ అనే పాశ్చాత్య వాద్యాన్ని కర్ణాటక శాస్త్రీయ సంగీతంతో సమరసం చేసిన కద్రి గోపాలనాథ్ యొక్క విశిష్టతను అద్భుతంగా కొనియాడారు. "పాశ్చాత్య వాద్యపరికరం సెక్సాఫోన్ను కర్ణాటక శాస్త్రీయ సంగీతానికి లొంగదీసుకున్న బక్కపలచటి ధీరుడు" అనే వాక్యం ఆయన యొక్క సృజనాత్మకతను, ధైర్యాన్ని సమర్థవంతంగా వెల్లడిస్తుంది. పెద్దిరెడ్డి గణేష్ సంగీత సాహిత్య సమలంకృతులు. వీరు ఎంత గొప్పగా కవిత్వం రాయగలరో అంతకంటే గొప్ప సంగీత ప్రేమికులు కూడా. అందుకే పెద్దిరెడ్డి గణేష్ మాత్రమే రాయగలిగిన కవిత అశ్రస్వరం. ఇటీవల ఎన్టీఆర్ జాతీయ పురస్కారం పెద్దిరెడ్డి గణేష్ ని వరించడం సూర్యాపేటకు గర్వకారణం. ఈ సందర్భంగా సూర్యాపేట కవుల పక్షాన గణేష్ గారికి హృదయపూర్వక అభినందనలు.

( నేడు పెద్దిరెడ్డి గణేష్ కి సూర్యాపేట పట్టణంలో పౌర సన్మానం సందర్భంగా...)



- శీల అవిలేను వ్యవస్థాపక అధ్యక్షులు
పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం
మరియు పరిశోధక బృహత్ గ్రంథాలయం
91829 67423

# ఆర్డినెన్స్.. అక్షయ పాత్ర కాదు?


" ఆర్థితో ఉన్న ఒక వ్యక్తి... ఒక ధనవంతుడి వద్దకు వచ్చాడు. ఎలాగైనా అతని నుంచి కొంత సహాయం పొందాలని భావించాడు. కానీ, తన వద్ద ఉన్నది... తనకు చేతనైనది... ఎదుటి వ్యక్తులను కీర్తించడం ద్వారా వారిని సంతృప్తిపరచి ఎంతో కొంత లబ్ధి పొందడం. ఒకరకంగా ఇది తనకు వచ్చిన కళను ప్రదర్శించి ఎదుటి వ్యక్తులు ఇచ్చిన దానిని తన కుటుంబ పోషణకు, అవసరాలకు వినియోగించుకోవడం. పూర్వకాలంలో కవులు, కళాకారులు తమకు వచ్చిన కళ, కళారూపాలను ప్రదర్శించి మహారాజుల మెప్పు పొంది వారు సంతృప్తితో ఇచ్చిన దానిని తీసుకోవడం లాంటిదే. ఇప్పుడు కూడా ఒక ధనవంతుని వద్దకు ఆర్థితో వచ్చిన వ్యక్తి.. అతడిని పొగడడం, కీర్తించడం ప్రారంభించారు. దానికి సంతృప్తి చెందిన ఆ ధనవంతుడు రూ. 1000 ఇస్తానని ప్రకటించాడు. సంతోషంతో ఆ వ్యక్తి ఆ ధనవంతుడిని మరింత పెద్దవాడిగా, గొప్పవాడిగా, ఉన్నతుడిగా కీర్తించాడు. సంతోషించిన అతను ఈసారి రూ. 10000 ప్రకటించాడు. మరింత సంతోషంతో ఆ వ్యక్తి దాదాపు మహారాజు స్థాయిలో అతడిని కీర్తించాడు. ఈసారి ఒక లక్ష రూపాయలు ఇస్తున్నట్లు చెప్పాడు. కానీ ఎంతకు ఇవ్వడం లేదు. అదేంటి ప్రకటించిన విధంగా ఇవ్వడం లేదేమిటని అడిగితే... నీవు చెప్పినట్లుగా నేను కూడా మహారాజును కాలేదు కదా... నన్ను సంతోష పెట్టేందుకు నీకు తెలిసిన కళతో కీర్తించావు... నన్ను సంతృప్తి పరిచావు... అంతమాత్రాన నేను మహారాజును కాలేదు... అందుకే నిన్ను సంతృప్తి పరిచేందుకే ఆ డబ్బులు ప్రకటించాను... నీకు ఇవ్వడం కుదరదు.. అని తేల్చి చెప్పాడు". తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ కల్పించే అంశం దాదాపు ఈ కథ లాంటిదే. పరస్పరం లాభం చేసినట్లు, చేకూర్చినట్లు చెప్పుకోవడం తప్ప... బీసీలకు జరుగుతున్న ప్రయోజనం అంటూ ఏదీ లేదు. బీసీలకు రిజర్వేషన్లు పెంచుతున్నామన్న హామీలు దశాబ్దాల కాలంగా అనేక ప్రభుత్వాల నుంచి చూస్తూనే ఉన్నాం. ఈ అంశం అప్పటికి, ఇప్పటికీ, మరి ఎప్పటికీ ఆచరణ సాధ్యం కాని హామీగానే మిగులుతుందా?... అనే సందేహాలు కలుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీనిచ్చింది. అందుకు అనుగుణంగానే... గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ తీర్మానించింది. ఈ మేరకు ఆర్డినెన్స్ తెస్తామని కూడా చెప్పింది. ఆ తర్వాతే ఎన్నికల నిర్వహిస్తామని ప్రకటించింది. నిజానికి ఇది బీసీలకు, బడుగు వర్గాల అభ్యున్నతి కోరేవారికి అత్యంత సంతోషించదగిన విషయం. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్లు కూడా ఒక మార్గం.

. కానీ, ఆ రిజర్వేషన్ కల్పించే విషయంలోనే పాలకులు అవలంబిస్తున్న తీరు సర్వత్రా విమర్శలకు కారణమవుతుంది. ప్రభుత్వం పేర్కొంటున్నట్లుగా ఆర్డినెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించగలమా? అన్నదే పెద్ద ప్రశ్న. ఆర్డినెన్స్ ద్వారా ఈ రిజర్వేషన్లు కల్పిస్తామని అధికార పక్షం చెబుతోంది. ఇది సాధ్యమయ్యేది కాదని ప్రతిపక్ష బిఆర్ఎస్ పేర్కొంటుంది. ఇందులో ఎవరి వాదన సరైనది... అని ప్రశ్నించుకుంటే ఇద్దరిదీ అవకాశవాద ధోరణి అని మాత్రం చెప్పక తప్పదు. అసలు బీసీలకు రిజర్వేషన్లు ఎంతవరకు కల్పించగలం? ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను ఏ మేరకు పెంచగలం? అందుకున్న మార్గాలు ఏవి?... అనే విషయంలో రెండు పక్షాలది దోబూచులాటే. ఈ రెండు పక్షాలు బీసీలకు తాము ఆత్మబంధువులమన్నట్లుగానే చెప్తుంటాయి. కానీ, మేలు జరిగే పరిస్థితులు మాత్రం తీసుకురాలేదు. పోనీ, మేలు జరిగే పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా అంటే... అది లేదు. గాయం ఒకటైతే... మందు మరొకటి, గాయం ఒకచోట మందు మరొకచోట రాసినట్లుగా ఉన్నది... అన్న విమర్శలు కూడా ఉన్నాయి. రిజర్వేషన్లను పెంపుదలకు ఉపయోగపడని ఉత్తర్వులను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసి హైకోర్టు ఆదేశాలతో ఆ ఉత్తర్వు రద్దు చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అటువంటి ఆర్డినెన్సు నే తెస్తానని చెబుతోంది. ఈ ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే అవకాశం ఉంటుందా? అంటే సందేహమే.




రిజర్వేషన్లు ఏ మేరకు ఉండాలి? అ రిజర్వేషన్ కల్పించే అధికారం ఎవరికి ఉంది? అందుకు చేయాల్సిన పని ఏమిటి? ప్రస్తుతం ఉన్న దేశ రాజకీయ పరిస్థితుల్లో కేవలం కొన్ని రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుతూ చట్టాలు చేయగలమా?... అనే అనేక రకాల ప్రశ్నలుకు మాత్రం సమాధానాలు అటు పాలకుల నుంచి కానీ ఇటు ప్రతిపక్ష నుంచి కానీ రావడం లేదు. ఈ రిజర్వేషన్లు పెంచే అర్హత కేవలం కేంద్ర ప్రభుత్వానిదే. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా... వారి ఇష్టానుసారం మాత్రమే ఈ నిర్ణయం జరుగుతుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే ఉత్తర్వులు గానీ, ఆర్డినెన్స్ లు గానీ కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా చెల్లవు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాలుగా ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పక్షాలు ఇరువురు కూడా బీసీలను మచ్చిక చేసుకుంటున్నారనే చెప్పాలి.

విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో... రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని నిబంధన ఉన్నది. ఈ నిబంధనను అతిక్రమించి చేసే నియామకాలు చెల్లవు అంటూ గతంలో అనేక సందర్భాల్లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ పరిమితిని దాటి రిజర్వేషన్లు పెంచాల్సి వస్తే అందుకు రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. లేదా దేశంలోని ఏ కొన్ని రాష్ట్రాలు లేదా ప్రాంతాలలో ఈ పరిమితికి మించి రిజర్వేషన్లు కల్పించాల్సి వచ్చినా కూడా సహేతుకమైన కారణాలతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను చేయాల్సి ఉంటుందని మరి కొందరి వాదన. ఇంతటి క్లిష్టమైన రిజర్వేషన్లు పెంపుదల అంశాన్ని రాష్ట్రాలు ఎలా తమకు తాముగా సాధించుకో గలవు? అనే విషయానికి సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీరాజ్ స్థానిక సంస్థల్లో ప్రస్తుతం 50 శాతం మేరకు రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఇందులో ఎస్టీలకు 10 శాతం, ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ కల్పించే రాజ్యాంగపరమైన హక్కు వారికి ఉన్నది. ఇక మిగిలిన బీసీలకు రిజర్వేషన్ కల్పించాలంటే 50% రిజర్వేషన్ల పరిమితికి లోబడి మిగిలి ఉన్న 22 శాతమే వారికి దక్కుతాయి. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీనిచ్చి, ఆపై ఉత్తర్వులు జారీ చేసి, హైకోర్టు కొట్టి వేయడంతో జీవోను రద్దు చేసిన చరిత్ర ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం జారీ చేస్తానని చెబుతున్న ఆర్డినెన్స్ కూడా ఆ కోవలోకే వెళుతుందన్న సందేహం కొందరు వ్యక్తం చేస్తున్నారు. అయితే, తమిళనాడు రాష్ట్రంలో 50 శాతానికి మించి స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలవుతున్నాయని కొందరు సూచిస్తున్నారు. అప్పట్లో తమిళనాడు రాష్ట్రంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులను ప్రతిపాదించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించి చట్టం చేయించడం ద్వారా రిజర్వేషన్ సాధించుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేసిన కుల గణన నివేదికను కేంద్రానికి పంపింది. దీనిపై చేసిన ప్రతిపాదనలకు కేంద్రం నుంచి ఇప్పటివరకు ఎటువంటి అనుమతి గానీ ఆమోదం కానీ లభించలేదు. అందుకే ఆర్డినెన్స్ ద్వారా గవర్నర్ అనుమతి కోరనున్నారు. తద్వారా బీసీ రిజర్వేషన్ పెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. కోర్టులకు సైతం ఇదే విషయాన్ని వివరించనున్నారు. కానీ, ఈ రిజర్వేషన్లకు ఆమోదం లభిస్తుందా? అన్నది చూడాలి. ప్రత్యేక పరిస్థితుల్లో రిజర్వేషన్లు పెంచుకునేందుకు గతంలో సుప్రీంకోర్టు నుంచి కొన్ని ఆదేశాలు వెలుబడ్డాయని మరికొందరు చెబుతున్నారు. గతంలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా పేర్కొన్న చట్ట సవరణను అప్పటి గవర్నర్ ... నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి తిప్పి పంపిన సందర్భం ఉన్నది. వీటన్నిటి దృష్ట్యా ఆర్డినెన్స్ బీసీలకు ఎంత మేరకు ఉపయోగపడుతుందన్నది వేచి చూడాల్సిందే. ఇది సాధ్యమయ్యే పని కాదని బీఆర్ఎస్ పార్టీ నేతలు అంతా ముక్తకంఠంతో చెబుతున్నారు. ఇదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తమ పోరాట ఫలితం, విజయం అంటూ... బీఆర్ఎస్ పార్టీకే చెందిన ఎమ్మెల్సీ కవిత సంబరాలు చేసుకుంటుండడం కొసమెరుపు.



- బాసెట్టి శ్రావణ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ - 7207201154

# ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం: ఏజీఎం హేమంబర్



విశ్వంభర, ఎల్బీనగర్: ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షిద్దామని నారాయణ పాఠశాలల ఏజీఎం హేమంబర్ అన్నారు. ఎల్బీనగర్ శివగంగ కాలనీ లో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు అని అన్నారు. ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని సృష్టించేందుకు చెట్లను నాటుతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని పాఠశాలలోని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. చెట్లు భూమిపై కాలుష్యాన్ని తగ్గించడంలో దోహదపడతాయన్నారు. ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో చెట్లు సహాయపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరి ప్రసాద్, ఆర్ ఐ రవి ప్రసాద్, ఏవో రాధా, అకాడమిక్ డీన్ నరేష్, వి పి సంధ్య ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నడక ఆరోగ్యానికి ఎంతో మేలు

**వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి.**



విశ్వంభర, ఎల్బీనగర్: ప్రతిరోజు నడకని అలవాటు చేసుకోవాలని, నడక ఆరోగ్యానికి ఎంతో మేలు అని చిత్రలేఅవుట్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ రామచంద్రారావు అన్నారు. శనివారము ఆర్కేపురం డివిజన్ చిత్రాలు లేఔట్ పార్కులో ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ను ముత్తూట్ ఫైనాన్స్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరు నెలలు ఒక సారీ ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని అన్నారు . 8 గంటలూ నిద్ర పోవాలని తగినంత నీరు తీసుకోవాలని యోగ, మెడిటేషన్ చేయాలని సూచించారు. బయటి ఆహారానికి దూరంగా ఉండాలని, ఇంట్లో ఉండిన ఆహారాన్ని తినాలని అన్నారు.


# నాదర్‌గుల్ ప్రధాన రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



విశ్వంభర, మీర్పేట్: బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ నుండి నాదర్ గుల్ ప్రధాన రహదారి విస్తరణ పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో పాలకవర్గం కేవలం రోడ్డు విస్తరణకు 9 కోట్ల నిధులు కేటాయించారని, విద్యుత్ స్తంభాల తరలింపు, చెట్ల తొలగింపు కొరకు నిధులు పెట్టలేదని అన్నారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా మారిన ఫారెస్ట్ అధికారులు గుర్తించిన 75 చెట్లను తొలగించాలని, విద్యుత్ స్తంభాలను కూడా తొలగించాలని, వాటి వ్యయానికి సంబంధించిన సుమారు నలభై లక్షల చెల్లింపు ఆ శాఖకు చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా ఉన్న చెట్లను వీలైతే వేరే చోటుకు తరలించాలని, లేదా తొలగించాలని అధికారులకు సూచించారు. నాదర్ గుల్ గ్రామ రహదారి విస్తరణ పనులు గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు సమన్వయంతో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీ ఈ వెంకన్న, వి యాదగిరి, రాకేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పీహెచ్సీ 30 పడకల పెంపుకు మంత్రి సానుకూలం..

**ఎమ్మెల్యే డా.మురళీ నాయక్**



విశ్వంభర,నెల్లికుదురు: మానుకోట జిల్లా నెల్లికుదురు పిహెచ్సి ని 30పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ తెలిపారు.ఈ మేరకు హైదరాబాదులో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన సమయంలో వీలైనంత త్వరలో దవాఖానాను ఉన్నతీకరించనున్నట్లు మంత్రి స్పందించారన్నారు. గూడూరులో సైతం 30 పడకల హాస్పిటల్ ను 50 పడగలకు పెంచడానికి మంత్రి అంగీకరించినట్లు వెల్లడించారు.

# యువ ఎలక్ట్రీషన్ ప్లంబర్ నూతన కమిటీ ఎన్నిక



విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల యువ ఎలక్ట్రిషన్, ప్లంబర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బైకని శంకరయ్య, ఉపాధ్యక్షులుగా రాపర్తి గోవర్ధన్, చుక్క వంశీ, ప్రధాన కార్యదర్శిగా సోలాపురం తులసీదాస్, బండి శ్రీను, కోశాధికారిగా పొట్ట గణేష్, జక్కిడి విజయ్, కార్యవర్గ సభ్యులుగా జనగాం గిరిబాబు, అచ్చిని రవి, మంచాల చంద్రయ్య, అఖిల్, హతిక్, చుక్క అశోక్, మొగుదాల సాయి, రాజు, రవి, జోహార్,దత్తు, లింగస్వామి, శికిలమెట్ల నితిన్, అచ్చిని ప్రవీణ్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన మండల కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు ప్రతి ఒక్కరూ కమిటీ ఆదేశించిన నిబంధనలను ప్రకారం ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్ వరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి: సబితా ఇంద్రారెడ్డి.



విశ్వంభర, మీర్ పేట్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయమంటే ప్రతిపక్షాలను తిట్టే కార్యక్రమాన్ని ఎంచుకున్నారని మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మీర్పేట క్యాంప్ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ జన్మదిన సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు. అరవింద శర్మకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజులోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి నోటిఫికేషన్ లు జారీ చేయడం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఉపాధ్యక్షుడు లక్ష్మీ నరసింహ రెడ్డి, బడంగ్పేటు బిఆర్ఎస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, మీర్పేట్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి,న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, కొండ్రా శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, శ్యామ్ గుప్తా, మహమూద్ జహీద్, ముంచితల జగన్, బాలు శ్రీ , కంచర్ల శేఖర్, రమేష్, శ్రీకాంత్ గౌడ్, వల్లూరి రమేష్, కపిల్, నవీన్ లోకి పాల్గొన్నారు.

# జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి

విశ్వంభర, హైదరాబాద్: దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ రెండవ వారంలో రాజస్థాన్ లోని జైపూర్ లో నిర్వహించాలని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. మీడియా సంస్థల వివాదాలు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది. దేశవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ కు అధికారాలు కల్పించాలని సమావేశం కోరింది.శనివారం ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ లో జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు దివంగత కే. విక్రమ్ రావు మరణం కారణంగా ఐఎఫ్ డబ్ల్యూజే లో ఏర్పడిన అధ్యక్ష స్థానాన్నిభర్తీ చేయడానికి త్వరలో ఎన్నికల ప్రక్రియకు వెళ్లాలని వర్కింగ్ కమిటీ సమావేశం నిర్ణయించింది. యూనియన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారిని నియమించి ఫెడరేషన్ నియమావళి ప్రకారం నూతన కార్యనిర్వాహక వర్గాన్ని వర్కింగ్ కమిటీని, జాతీయ కౌన్సిల్ సభ్యులను ఎన్నుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న మహిళలకు ఫెడరేషన్ లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా సమావేశం అభిప్రాయపడింది. తన జీవితకాలంలో ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కే. విక్రమరావు చేసిన కృషిని సమావేశం కొనియాడింది. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలపై సమావేశంలో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ లు, జర్నలిస్టుల రక్షణ చట్టం,జాతీయ పెన్షన్ స్కీం తదితర అంశాలపై చర్చించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్, పి. పరమేశ్వర రావు, కార్యదర్శులు విశ్వదేవ్



రావు, పులిపలుపుల ఆనందం, శాంతకుమారి, కోశాధికారి రజత్ కే మిశ్రా,వర్కింగ్ కమిటీ సభ్యులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఎల్గొయి ప్రభాకర్, సల్మాన్ ఖాన్, హసీబ్ సిద్దిఖి, సుధీర్ మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపేటలో జాతీయస్థాయి ఖోఖో పోటీలు

విశ్వంభర, హనుమకొండ: రాష్ట్ర క్రీడా చరిత్రలో తొలిసారిగా సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్‌షిప్‌కు ఖాజీపేట ఆతిథ్యమివ్వనున్నట్లు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ,రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి తెలిపారు. ఈ మేరకు వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని శ్యామల గార్డెన్ లో ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ ఎన్నికైన జంగా రాఘవరెడ్డి,కేకేఎఫ్ఐ ఉపాధ్యక్షులు సీతారాంరెడ్డి,కేకేఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు ఎన్, కృష్ణమూర్తి,ప్రసాద్, సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వై మహేందర్ రావుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఖో ఖో ఫెడరేషన్ లో ప్రతిష్టాత్మకమైన ఎథిక్స్ కమిటీ కన్వీనర్ల తన ఎన్నికకు సహకరించిన ఖోఖో ఫెడరేషన్ బాధ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలో క్రమశిక్షణ తో కూడిన ఖోఖోను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. జాతీయస్థాయి వేదికగా తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు దాదాపు 12 లక్షలతో ఖోఖో మ్యాట్లను అందించినట్లు చెప్పారు. పర్యవసరంగా సబ్ జూనియర్ నేషనల్లో మన రాష్ట్ర జట్టు రజత పతకం సాధించినట్లు చెప్పారు.ఖోఖో తోపాటు మిగతా క్రీడల అభివృద్ధికై ఉనికికిచర్ల సమీపంలో స్టేషన్ ఘణపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మినీ స్టేడియం తో పాటు క్రీడా పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రి క్రీడా సంఘాల ఆధ్వర్యంలో కలవనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్లో క్రీడా రంగానికి 465 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత



ప్రభుత్వం నుండి క్రీడా సంఘాలకు అందించవలసి ఉన్న 12 కోట్లను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీతారామిరెడ్డి మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలోనే ఖో ఖో క్రీడాభివృద్ధికీ విశేషంగా కృషిచేసిన జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో దక్షిణ భారతదేశంతో పాటు దేశంలో ఖోఖో క్రీడ గణనీయంగా అభివృద్ధి చెందినున్నట్లు చెప్పారు. సమర్ధుడైన జంగాకు ఈ పదవి వరించిందన్నారు. జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీల విజయవంత నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందించనున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో కీలక పదవులను లభించడం సంతోషదాయకమన్నారు.ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో రాష్ట్రంలో ఈ క్రీడా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జంగా రాఘవ రెడ్డి నేతృత్వంలో జాతీయస్థాయి పోటీలను కనివిని ఎరగని రీతిలో నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ తో పాటు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోకో అసోసియేషన్లు,తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్,అథ్లెటిక్స్,రెజ్లింగ్, జూడో అసోసియేషన్ ల ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డిని సన్మాన పత్రాలు,జ్ఞాపికలు అందజేసి గజమాలలతో ఘనంగా సన్మానించారు. జంగా రాఘవరెడ్డి తో పాటు మిగతా పదవులకు ఎంపికైనా సీతారామిరెడ్డి కృష్ణమూర్తి ,ప్రసాద్ మహేందర్ రావులను అతిథులు సన్మానించారు. తరలివచ్చిన అభిమానులు. .ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్గా ఎన్నికైన జంగా రాఘవరెడ్డి సన్మాన కార్యక్రమానికి క్రీడా సంఘాలతో పాటు క్రీడాకారులు ,క్రీడా అభిమానులు,జంగా అభిమానులు , నగరంలోని పలు డివిజన్లో తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశేషంగా తరలివచ్చారు. అభిమానులు రాకతో సన్మాన కార్యక్రమం కోలాహలంగా మారింది.జంగాపై అభిమానంతో గజమాలలు జ్ఞాపికలతో సన్మాన కార్యక్రమం ఆద్యాంతం ఉత్సాహంగా పూల వర్షంతో జంగాకు స్వాగతం పలుకుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర ఖోఖో క్రీడాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఖోఖోఅసోసియేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కత్తి కుమారస్వామి, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు బి. కైలాసం యాదవ్ తెలంగాణ అథ్లెటిక్స్,హ్యాండ్ బాల్,రెజ్లింగ్ అసోసియేషన్ల ప్రధాన కార్యదర్శులు కే సారంగపాణి,శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం,వరంగల్ జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు పి రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి లిల్లీ ఫ్లోరెన్స్, సాంబశివరావు,ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు రాజారపు రమేష్,సురేష్ , స్వప్న,రమణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటాం

విశ్వంభర, పెద్దశంకరంపేట: రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు పాటుపడతామని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో జరిగిననారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ అబ్జర్వర్ పరిగి శాసనసభ్యులు రాంమోహన్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి టి జి హెచ్ సి చైర్మన్నిర్మలా జగ్గా రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి ,పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి టి పి సి ప్రధాన కార్యదర్శులు కదయాకర్ తార సింగ్ అనంతరం ఎంపీ ఎమ్మెల్యే లు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్న కాంగ్రెస్ పార్టీ కోసం మా కోసం ఎంతో కష్టపడ్డారు కష్టపడి ఎమ్మెల్యేగా నన్ను సురేష్ కుమార్ శేట్కర్ ను ఎంపీ గా గెలిపించారన్నారు. మా ఎన్నికల్లో మమ్మల్ని ఎంతో కష్టపడి గెలిపించారు ఇప్పుడు మా వంతు కష్టపడ్డ కార్యకర్తలను సర్పంచులుగా ఎంపీటీసీలుగా ఎంపీపీ లుగా జడ్పిటిసిలుగా గెలిపించుకునే బాధ్యత మాది మిమ్మల్ని గెలిపించే వరకు మీరు మా ఎన్నికల్లో ఎలాగైతే కష్టపడి పని చేశారు ఇప్పుడు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడి ప్రతి కార్యకర్తను గెలిపించుకుంటామని ఎమ్మెల్యే కార్యకర్తలకు హామీ ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నామని, కొత్త పథకాలు అమలు చేయాలని కొత్త సంస్కరణ ఆవిష్కరణ చేయాలన్న అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం, జనాభా ధమాషా ప్రకారం బీసీలకు సమాన వాటా దక్కాలని లక్ష్యంగా రాజకీయంగా బీసీలు ఎదగాలని కాంక్షతో ముందుకెళుతున్నాం అని వారు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన దేశానికి ఆదర్శం. రైతులకు ఏకకాలం లో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని 9 తొమ్మిది రోజుల్లోనే 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో రైతు భరోసా జమ చేయడం జరిగిందని బీసీ కుల గణన ఎస్సీ ఎ.బి.సి.డి వర్గీకరణ రైతు కూలీలకు ఆత్మీయ భరోసా వంటి పథకాలు చరిత్ర ఆత్మకం అని పేదవాడి కలను తీర్చాలని ఉద్దేశంతో ఒకోక్కరికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నామని వారు



అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, భోజ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ఆనంద్ స్వరూప్ శేట్కర్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్, దారం శంకర్ సెట్ తాహెర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తదితర మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం



విశ్వంభర, హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లు 42 శాతంతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక అడుగని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అంబర్ పేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శిగా తోలుపునూరి కృష్ణగౌడ్ ఎన్నికైన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం ఆర్డినెన్స్ తేవడానికి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం సామాజిక విప్లవానికి నాంది అని తెలిపారు. జనాభా ప్రతిపాదిక ప్రకారం రిజర్వేషన్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, శ్రీమంత్ గిరి తదితరులు పాల్గొన్నారు.

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

## ఆటో బోల్తా, వ్యక్తికి స్వల్ప గాయాలు




**విశ్వంభర, రాప్తాడుః** అనంతపురం నుంచి రాప్తాడు వైపుగా 44వ నెంబర్ జాతీయ రహదారిపై వెళ్తున్న ఆటో సాయంత్రం రాప్తాడు పండమేర్ బ్రిడ్జి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి. డ్రైవర్‌ను108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## స్థానిక ఎన్నికల్లో మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించాలి:ఎండి. రహీం షరీఫ్



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మైనార్టీలకు రిజర్వేషన్ల పరంగా తగిన అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకుడు యండి. రహీం షరీఫ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు అన్ని విధాలుగా రిజర్వేషన్ల ప్రకారం న్యాయం జరిగిందని గుర్తు చేశారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో,తమకు రిజర్వేషన్ ప్రకారం న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎం. రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి, మైనార్టీ నాయకులు పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని కోరారు.

## చలో హైదరాబాద్.. బీసీల మహా ధర్నా పోస్టర్ విడుదల



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ మండల కేంద్రంలో బీసీపీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ విచ్చేసి చలో హైదరాబాద్ బీసీ మహా ధర్నా పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయాల కోసమే ఈ యొక్క మహా ధర్నా ఈనెల 15వ తేదీన ఇందిరపార్కు దగ్గర జరుగుతుందని తెలిపారు. బిసి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిక్షం, వడ్డేపల్లి రాములు, రాసాల వెంకటేష్, ఉప్పల శ్రీను, జక్కిడి బాల్ రెడ్డి, చిలువేరు నరసింహ, బద్దుల యాదగిరి, రాసారా అంజి, గుండమల్ల బాలకృష్ణ, ఎస్కే జానీ, పాశం ధర్మయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు



**విశ్వంభర,పెద్దశంకరంపేటః** నారాయణ ఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే దంపతులుప్రత్యేక పూజలు హెూమం నిర్వహించారుకార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి జయశ్రీ రెడ్డి దంపతులు. మాట్లాడుతూశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దయవలన నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండి సంతోషంగా జీవించాలని తల్లిని ప్రార్థించామని అన్నారు ఈ కార్యక్రమంలో మహా రెడ్డి వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అరవింద శర్మ జన్మదిన వేడుకలు



**విశ్వంభర, ఎల్బీనగర్** :మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ జన్మదిన వేడుకలు శనివారము ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ పార్టీ కార్యాలయంలో అరవింద్ మిత్రమండలి అధ్యక్షుడు మహమ్మద్ జాహిద్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అరవింద శర్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యా లకొండ శ్రీనివాస్ రెడ్డి,గొడుగు శ్రీనివాస్, కొంద్రా శ్రీనివాస్, శ్యాంసుందర్ గుప్తా, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్,బాలు శ్రీ, శ్రీకాంత్ గౌడ్,ముచ్చింతల జగన్, రమేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో ఆరోగ్యం సొంతం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్:**ప్రతిరోజు అరగంటసేపు వ్యాయామం చేయాలని తద్వారా ఆరోగ్యం వంతులుగా ఉంటారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. శనివారము నాగోల్ డివిజన్ పరిధిలోని సౌత్ ఎండ్ పార్క్ కాలనీ నందు నూతనంగా నెలకొల్పిన ఓపెన్ జిమ్ ను ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు చదువులతో కుస్తీ పడే యువత మానసిక పునరుత్తేజానికి వ్యాయామం అవసరం అని అన్నారు.ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చిరంజీవి , కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ విధానం రద్దుచేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**విశ్వంభర, హైదరాబాద్ః** కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానం శ్రమ దోపిడీ విధానమని, ప్రభుత్వం వెంటనే ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జేఏసీ డిమాండ్ చేసింది. శనివారం ఇందిరా పార్క్, ధర్నా చౌక్ వద్ద పులి లక్ష్మయ్య అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జేఏసీ మహా ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాకు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, లోక్ సభ సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవి లు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఔట్సోర్సింగ్ విధానం అన్యాయమని, ఆ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అనేది రాజ్యాంగపరమైన హక్కు అని, అది నినాదమే తప్ప ఆచరణలో నోచుకోవడం లేదని వెంటనే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేయకపోతే ఏ ప్రభుత్వాలు అయినా నడవడం కష్టం అనీ అన్నారు. నాటి తెలంగాణ నుంచి నేటి తెలంగాణ వరకు నష్టపోయింది మొట్టమొదటిగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులేనని వారికి న్యాయం జరిగేంత వరకు పూర్తిగా మద్దతిస్తామన్నారు. ప్రభుత్వ విధానాల్లో మార్పు రావాలనీ, ఔట్సోర్సింగ్ సమస్యలను చట్టసభలలో లేవనెత్తుతామనీ హామీ ఇచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ. అన్ని పార్టీలు కలిసి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీ సమావేశాల్లోపే కార్పొరేషన్ ఏర్పడే విధంగా ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వ మర్చిపోవడం దురదృష్టకరమని ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు సమస్యలు తెలంగాణ ఆత్మను ముట్టడిస్తాయన్నారు. ఔట్సోర్సింగ్ విధానం దోపిడి వ్యవస్థ అని, దీనిని రాజకీయ కోణంలో కాకుండా మానవత దృష్టితో చూడాలన్నారు. ఉద్యోగుల రక్తంతో తెలంగాణ ఆవిర్భావించిందని మర్చిపోవద్దన్నారు. ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులేషన్ కోసం కృషి చేయలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం, ఈపీఎఫ్, ఈఎస్ఐ, ఎక్సగ్రేషియా, పెయిడ్ లీవ్స్ మొదలైన కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిగ్ వర్కర్స్ కు ఏర్పాటు చేసిన కార్పొరేషన్ వలే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మా బలాన్ని నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలంగాణ వాది పృథ్వీరాజ్, దాసరి శ్రీనివాస్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నరసయ్య గౌడ్ శివారెడ్డి క్రాంతి, మనోహర్ నాయక్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదాలు చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దుః మంత్రి పొన్నం ప్రభాకర్

**విశ్వంభర, నల్లగొండః** లపొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులోచర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని ,అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు.శనివారం మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం,వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని అన్నారు.మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్ పాలసీని తీసుకువచ్చామని,ఏటీసీ వల్ల ప్రతి వాహనం వాహన సారధి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారధిలో భాగస్వామ్యం చేశామని,ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా ట్రాఫిక్ అవేర్నెస్ క్యాంపుల నిర్వహణ,పాఠశాలల్లో విద్యార్థులకు క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లను ఆటోమేటిక్ గా నిర్వహించి ఆ టెస్ట్ లో పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని,పాశ్చాత్య దేశాల మాదిరిగానే తెలంగాణలో సైతం ఎవరైనా నిబంధనలు అతిక్రమించితే జరిమానా విధించడమే కాకుండా, పొరపాటున వాహన ప్రమాదం చేసినట్లయితే అవసరమైతే వారి లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వలన 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని,నల్గొండ జిల్లాకు70 ఈ బస్సులు ఇవ్వగా,10 బస్సులు నార్కెట్ పల్లికి,తక్కినవి ఇతర ప్రాంతాలకు తిప్పనున్నట్లు వెల్లడించారు.నార్కెట్ పల్లికి 80 కొత్త బస్సులు కావాలని,అలాగే నార్కెట్పల్లి కి నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాల నివారణలో భాగంగా నల్గొండజిల్లాలో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటు



చేయడం సంతోషమని, జిల్లా యంత్రాంగం తరఫున ఏటీసికి అవసరమైన సహకారం ఇస్తామని తెలిపారు.జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీవాణి మాట్లాడుతూ మాన్యువల్ గా కాకుండా మిషన్ ద్వారా వాహనాలను పరీక్షించే అవకాశం ఏ టి సి ద్వారా ఉందని తెలిపారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషన్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీవో మోహన్ రెడ్డి ,ఆర్టిఓ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యలో అంతరాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలిః ఏ.నర్సిరెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో విద్యలో అంతరాలను తొలగించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ ఏ. నరిసిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో విద్యలో అంతరాలు సమసిపోయేది ఏట్లా అనే అంశంపై రౌండ్ టేబుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నరిసిరెడ్డి మాట్లాడుతూ... విద్య, వైద్యం, ప్రభుత్వం యొక్క భాధ్యత అన్నారు.1971లోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యలో అంతరాలను సృష్టించిందన్నారు.1990 తరువాత ప్రైవేట్ పాఠశాలలు వచ్చాక మరింతగా అంతరాలు పెరిగాయని అన్నారు. తమ ఆర్థిక స్థోమతను బట్టి పిల్లలు వివిధ పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు నమోదు పడిపోతుందని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక ప్రధాన కార్యదర్శి ఎం. రాధేశ్యామ్, వివిధ సంఘాల నాయకులు ఆర్. వెంకట్రెడ్డి, పి. శంకర్, రిటైర్డ్ డిఈఓ నారాయణరెడ్డి, మహ్మమద్ అలీ, మంగ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా గడ్డం వీరస్వామి



**విశ్వంభర, గుండాల:** బహుజన సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సమీక్ష సమావేశానికి జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బి.ఎస్.పి సెంట్రల్ స్టేట్ కో- ఆర్డి నేటర్ దాగిల్ల దయానంద రావు హాజరయ్యారు. శనివారం గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామానికి చెందిన గడ్డం వీరస్వామి(సాహు) ని ఆలేరు నియోజక వర్గ ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా మీద నమ్మకం ఉంచి నా ఎన్నికకు కృషిచేసిన బహుజన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, నాపై మోపిన గురుతర బాధ్యతను తూచా తప్పకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ.. కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జోనల్ కోఆర్డినేటర్ కొంగరి బాలరాజు (పెరియార్), జిల్లా ఇంచార్జ్ గంధమల్ల లింగస్వామి, ఆలేరు, భువనగిరి నియోజక వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్రీకి ఉజ్వల భవిష్యత్తు



**విశ్వంభర, హనుమకొండః** కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అమెరికాలో సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ నీలారపు రఘుపతి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎంఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థులతో కెమిస్ట్రీ విషయ పరిజ్ఞాన అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన సందర్భంగా డాక్టర్ రఘుపతి విద్యార్థులను ఉద్దేశించి కెమిస్ట్రీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని, కెమిస్ట్రీలో విషయ పరిజ్ఞానము, ప్రయోగ నైపుణ్యం , టెక్నాలజీ లో పట్టు సాధిస్తే తప్పకుండా కెమిస్ట్రీలో శాస్త్రవేత్తలు అయ్యే అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకర జ్యోతి , డిపార్ట్మెంట్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## వ్యాయామంతోనే ఆరోగ్యం



**విశ్వంభర,మహబూబాబాద్ :** ప్రతీ రోజు వ్యాయామం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తమ సిబ్బందితో ఆచరణలో చూపించారు. శనివారం ఉదయం టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఎన్ టి ఆర్ స్టేడియం వరకు, తిరిగి ఎన్ టి ఆర్ స్టేడియం నుండి పోలీస్ స్టేషన్ వరకు సుమారుగా 5 కిలోమీటర్లు రన్నింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ 24/7 ఉద్యోగ బాధ్యతల్లో బిజీగా ఉండే ప్రతి పోలీస్ అధికారికి వ్యాయామం ఎంతగానో ఉపయోగ పడుతుందని, శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తద్వారా ఉద్యోగంలో చక్కటి ఫలితాలు సాధించవచ్చునని, ప్రతీ ఒక్కరు వ్యాయామం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శివ, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం



**విశ్వంభర, సిద్దిపేటః** ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నేరవేరుతోందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ అన్నారు. అర్బన్ మండలంలోని తడకపల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల పక్కా ఇండ్ల నిర్మాణ పనులకు శనివారం పూజల భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపిందని, లబ్ధిదారులు నిబంధనల మేరకు నిర్మాణాలను చేపట్టి, బిల్లులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భిక్షపతి, సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్క సతీష్ గౌడ్, దాస అంజన్న, పూజల గోపిక్రిష్ణ, డీసీసీ మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, సాయిప్రతాప్, రాకేశ్, రజని, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలన



**విశ్వంభర, ధర్పల్లిః** నిజామాబాద్ నియోజవర్గం ధర్పల్లి మండల కేంద్రంలో శనివారం రోజు ఇందిరమ్మ ఇళ్ళను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నాణ్యత తో కట్టుతున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని ప్రతి ఒక్కరు కూడా అర్హత ఉన్నవారికి ఇల్లు వస్తాయని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో మాట్లాడుతూ ఎవరైనా డబ్బులు అడిగారా.. అడిగితే నాకు వెంటనే ఫోన్ చేయండి అని అన్నారు. లబ్ధిదారులు స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు సొంత ఇల్లు కల నెరవేరుతుందని అన్నారు. ఎవరు డబ్బులు అడగట్లేదు అని, ఈ ప్రభుత్వంలో చాలా సంక్షేమ పథకాలు ఇవ్వడంతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ధర్పల్లి మండల అధ్యక్షులు చిన్న బాలరాజ్, మాజీ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు , లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐ ద్వారా సృష్టించిన సోషల్ మీడియా వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఇది సైబర్ మోసగాళ్ళ పన్నాగం అని గుర్తించాలి**
**-అత్యాశకు పోయి ఆర్థికంగా నష్టపోవద్దు.**
**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహా**

**విశ్వంభర, సూర్యాపేటః** ప్రస్తుత సమాజంలో సాంకేతికత బాగా అభివృద్ధి చెందినది, ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ తో కూడిన అత్యాధునిక మొబైల్స్ అందుబాటులో ఉంటున్నాయి, ప్రజల ఆశను, అవసరాలను, అవగాహన లోపాన్ని అవకాశంగా చేసుకుని కొత్త తరహాలో సైబర్ మోసగాళ్ళు ప్రజలను మోసం చేస్తూ డబ్బులు దోసెచేస్తున్నారు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ప్రముఖ వ్యక్తుల, ప్రజా ఆదరణ పొందిన వ్యక్తుల యొక్క నకిలీ వీడియోస్ సృష్టించి సైబర్ మోసగాళ్ళు ప్రజలను ఆర్థిక మోసాలకు గురి చేస్తున్నారు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సృష్టించిన నకిలీ వీడియోస్ సోషల్ మీడియాలో అనగా ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, పబ్లిక్ యాప్ ఇలా రకరకాల సోషల్ మీడియా యాప్ ల నందు వైరల్ చేస్తున్నారు. ప్రజా ఆదరణ పొందిన రాజకీయ, సినీ ప్రముఖుల, క్రీడాకారుల, ఉన్నత స్థాయిలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగుల, కేంద్ర సర్వీస్ లో ఉన్న ఉద్యోగుల, ప్రముఖ సంస్థల ఛైర్మెన్ ల, సామాజిక సేవలో ఉన్న వ్యక్తుల యొక్క వీడియోలను సృష్టించి ప్రభుత్వ పతకాలు, మ్యుచువల్ ఫండ్స్, బ్యాంకింగ్ రంగాలు, ఫీక్షుడ్ డిపాజిట్, ఆన్లైన్ ట్రేడింగ్, షేర్స్ కొనడం మొదలగు వాటిలో డబ్బులు పెట్టుబడి పెట్టగా వారం రోజుల్లో అవి రెట్టింపు అవుతాయి, మంచి లాభం వస్తాయి అని మీరు పెట్టుబడులు పెట్టి లాభాలు పొందండి అని వీడియోలు సృష్టించబడు తున్నాయి. వీటిని చూసిన చాలామంది అమాయక ప్రజలు అత్యాశకు పోయి పెట్టుబడులు పెట్టీ ఆర్థికంగా నష్టపోతున్నారు అని ఎస్పీ తెలిపారు. ఇలాంటి వీడియోలు నుండి ప్రజలు అప్రమత్తంగా ఉంది ఎవరు ఆర్థిక మోసాలకు గురి కావొద్దు అని కోరారు.



# రెండో శనివారం సెలవు టీచర్ల హక్కు

**టీచర్లకు సెలవు ఇవ్వకపోతున్నా చోద్యం చూస్తున్న విద్యా శాఖ**
**టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ విజయ్ కుమార్**

**విశ్వంభర, హైదరాబాద్ః** రెండో శనివారం సెలవులు పొందడం అనేది టీచర్ల హక్కు అని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ , భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ,జిల్లాల్లో విద్యాసంస్థల టీచర్స్ లెక్చరర్స్ కి సెలవు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఏ. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు విద్యా సంస్థలలో టీచింగ్ ఫ్యాకల్టీ కి సెలవులు ఇవ్వడం అనేది విద్యా సంస్థలు ఇస్తున్న బిక్ష కాదు అది హక్కు అని ఆయన అన్నారు. ప్రతి నెల రెండవ శనివారం విద్యాసంస్థలు విద్యార్థులకు, టీచర్స్ కి సెలవు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా టీచర్స్ యొక్క సెలవులను విద్యా సంస్థల యాజమాన్యాలు



లాక్కుంటున్నాయని, వారి శ్రమను అదనంగా దోచుకుంటూ మరింత దోపిడీ చేస్తున్నాయని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో పని చేస్తున్న టీచింగ్ ఫ్యాకల్టీ రోజులో ఏమాత్రం ఖాళీ లేకుండా ఎనిమిది నుండి పది క్లాసులు విద్యార్థులకు బోధిస్తూ, హోమ్ వర్క్ ఇస్తూ, కరెక్షన్ చేస్తూ, ఎగ్జామ్ పేపర్స్ తయారు చేస్తూ, పరీక్ష అయ్యాక దిద్దుతూ బిజీ గా ఉంటారు. మధ్యలో పీరియడ్స్ ఖాళీ ఉండ నీయకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు పకడ్బందీ ప్లాన్ చేసుకొని పని చేయించుకుంటారు. అలాగే వివిధ పిల్లల మానసిక స్థితులు గమనిస్తూ వారికి తర్ఫీదు నిస్తూ వారి ఎదుగుదలకు కృషి చేసి గమ్యం గమనం చూపుతున్న టీచర్స్ బాధలు ఎవరు పట్టించుకోరు. వత్తిడి తో మానసికంగా కృంగి పోయే పరిస్థితిలో పాఠాలు చెబుతున్నారు. వత్తిడిని అధిగమించడానికి అవకాశం ఉన్న సెలవుల్లో కూడా మళ్లీ విద్యా సంస్థకు రమ్మని చెప్పి, చిన్న చిన్న పనులుంటే చేసుకోమనే పేరుతో, పి టి ఎం ల పేరుతో సెలవు ఇవ్వకపోవడం అన్యాయమని ఆయన అన్నారు. టీచింగ్ స్టాఫ్ కి సెలవు అనేది తప్పని సరిగా ఇవ్వాలని ఆయన విద్యా సంస్థలను డిమాండ్ చేశారు. అలాగే విద్యాశాఖ అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారం చేయడం సిగ్గు చేటు. ముందు నుండే సంఘం హెచ్చరిస్తున్నా చోద్యం చూడటమేమిటని ఆయన అన్నారు. ప్రతీ శనివారం సెలవు విద్యా సంస్థలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని టిపిటిఎల్ఎఫ్, డివైఎఫ్ఐ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ రోజు విద్యా సంస్థల బంద్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, పి. విజయ్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో విద్యతో కూడిన వసతులు మెరుగైన భవిష్యత్ కి భరోసా కల్పన

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**విశ్వంభర, పెద్ద శంకరంపేటః** గిరిజన విద్యార్థిని విద్యార్థుల పాలిట ఆశా దీపాలు గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలు, కళాశాల హాస్టల్స్ వారి సంరక్షణకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారుశనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహము ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల వసతి గృహంలో పనిచేస్తున్న వివిధ రిజిస్టర్ లను పరిశీలించి ,విద్యార్థులకు అందిస్తున్న మెనూ, వంటగది , స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, సౌకర్యాలను పరిశీలించి స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూగిరిజన సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు



కల్పించడంలో భాగంగా మరమ్మత్తు పనులు చేపడుతున్నట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో మెదక్ జిల్లాలో 8 ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో మరమ్మత్తుల నిమిత్తం 02 కోట్ల 21 లక్షలు మంజూరు చేయడం జరిగింది అన్నారు. మెరుగైన ఇతర అత్యవసర వసతులతో గిరిజన సంక్షేమ వసతి గృహాలు నవశోభను సంతరించుకోవడం సాధ్యమని చెప్పారు.వారందరూ ఒక ఆశ్రమం లో ఉంటున్నట్టు గా కాకుండా ఒక ఇంట్లో ఉన్నట్టు ఫీల్ అయ్యేలా చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.మంచి చదువు, ఆహ్లాద వాతావరణం, భోజనం వీటితో పాటు, విద్యాసంస్థల్లో మరమ్మత్తు పనులు చేపట్టి ఉత్తమ మౌలిక వసతులు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నా మన్నారు.మెరుగైన భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు. వారి విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటు న్నామన్నారు.గిరిజన సంక్షేమ వసతి గృహాల విద్యార్థినీ విద్యార్థు ల ఉన్నత విద్యకు, ఉజ్వల భవిష్యత్తుకు ఒక బలమైన పునాది వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ వసతి గృహ వార్డెన్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దృశ్యం-2 తరహాలో హత్య

**- ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సొంత అత్తమ్మను చంపించిన అల్లుడు**
**- మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన సీపీ అనురాధ**
**- ఏసీపీ నర్సింలు, తొగుట సీఐ లతీఫ్, ఎస్ఐ రవికాంతరావుకు అభినందనలు**

**విశ్వంభర, సిద్దిపేటః** ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సొంత అత్తమ్మను చంపిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కమిషనరేట్‌లో సీపీ అనురాధ మీడియా సమావేశంలో శనివారం కేసు వివరాలను వెల్లడించారు. తొగుట మండలం పెద్దమాసాన్‌పల్లి గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేశ్ తన స్నేహితుడైన కరుణాకర్‌కు రూ.1.30వేల రూపాయలు అప్పుగా ఇచ్చాడు. పౌల్ట్రీఫామ్, వ్యవసాయంలో సుమారు రూ.22లక్షల నష్టం వచ్చింది. అప్పుల నుంచి ఎలాగైన గట్టెక్కాలని దుర్బుద్ధి కలిగింది. దీంతో వికలాంగురాలైన తన అత్తమ్మ తాటికొండ రామమ్మ (50)కు సిద్దిపేట పోస్ట్ ఆఫీస్‌లో ఏడాదికి రూ.755కట్టి రూ.15లక్షల ఇన్సూరెన్స్ చేపించాడు. ఎస్‌బీఐలో ఏడాదికి రూ.2వేలు కట్టి నలభై లక్షల యాక్సిడెంట్ పాలసీ ఇన్సూరెన్స్ చేయించాడు. రైతుబీమాకు సంబంధించి 5లక్షల రూపాయలు వస్తాయని కరుణాకర్ తండ్రి పేరు మీద ఉన్నటువంటి 28గుంటల భూమిని కూడా అత్తమ్మ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించాడు. ఎదైన వాహనంతో తన అత్తమ్మను యాక్సిడెంట్‌లో చంపేసి.. ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిందని నమ్మిస్తే ఇన్సూరెన్స్ డబ్బులు మొత్తం తీసుకుందామని పథకం ప్రకారం వెంకటేశ్ కరుణాకర్ అనే వ్యక్తికి వివరించాడు. తమ అత్తమ్మను కారుతో యాక్సిడెంట్ చేసి చంపితే నువ్వు ఇవ్వాల్సిన రూ.1,30వేలు కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని నచ్చచెప్పాడు. ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చాక ఇద్దరం సమానంగా పంచుకుందామని చెప్పగానే కరుణాకర్



ఒప్పుకొన్నాడు. అనుకున్న పథకం ప్రకారం వెంకటేశ్ తన అత్తమ్మ రామమ్మను ఈనెల 7వ తేదీన పెద్దమాసాన్‌పల్లి గ్రామం లోని తన భూమి వద్దకు తీసుకెళ్లి రోడ్డుపై కూర్చుండబెట్టాడు. ఇదే విషయాన్ని కర్ణాకర్‌కు వాట్సాప్ కాల్ చేసి చెప్పాడు. వెహికిల్ తీసుకుని తుక్కాపూర్‌కు రావాలని సూచించాడు. దీంతో కర్ణాకర్ సిద్దిపేటలో TS18 G 2277నెంబర్ గల THAR వెహికల్‌ను రూ.2500లకు కిరాయికి మాట్లాడుకుని నెంబర్ కనిపించకుండా TRనెంబర్ గల స్టిక్కర్ అతికించి, తుక్కాపూర్ గ్రామానికొచ్చి కొద్ది దూరంలో ఆగాడు. అంతలోనే వెంకటేశ్ కర్ణాకర్‌కు వాట్సాప్ కాల్ చేసి తమ అత్తమ్మను మా భూమి పక్కన రోడ్డుపైన టీవీఎస్ ఎక్స్‌ఎల్ వద్ద కూర్చుండబెట్టాను.. నువ్వు వచ్చి యాక్సిడెంట్ చేసి చంపేయ్ అని చెప్పాడు. కర్ణాకర్ వెంకటేశ్ చెప్పిన ప్రకారం కారులో వచ్చి రోడ్డుపై కూర్చున్న రామమ్మను గుద్ది అక్కడ నుంచి వేగంగా వెళ్లాడు. కమ్మంపల్లి రోడ్డు వద్ద కారు ఆపి వాట్సాప్ కాల్‌లో వెంకటేశ్‌కు ఫోన్ చేసి మీ అత్తమ్మను యాక్సిడెంట్ చేసి చంపాను.. వెళ్లి చూసుకో అని చెప్పాడు. అక్కడనే కారు నెంబరు ప్లేట్‌కు అతికించిన TRస్టిక్కర్ తీసేసి సిద్దిపేటకు వెళ్లి కారు అప్పగించాడు. తరువాత వెంకటేశ్ ఏమీ తెలియనట్టు తొగుట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ రవికాంతరావు కేసు నమోదు చేసుకుని సిబ్బందితో రెండు టీమ్స్ ఏర్పాటుచేసి దర్యాప్తు ప్రారంభించాడు. వెంకటేశ్‌ను తనదైన శైలిలో విచారించగా అసలు నిజం ఒప్పుకొన్నాడు. దృశ్యం సినిమా తరహాలో హత్యకేసు నుంచి తప్పించుకోవాలని చూశాడని సీపీ అనురాధ వెల్లడించారు. కేసును చాకచాక్యంగా ఛేదించిన గజ్వేల్ ఏసీపీ నర్సింలు, సీఐ లతీఫ్, ఎస్ఐ రవికాంతరావు, పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు.

# జయ డెంటల్ క్లినిక్ ప్రారంభం

**విశ్వంభర, మీర్ పెట్ః** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ ఆర్ ఎన్ రెడ్డి నగర్ కాలనీలో జయ డెంటల్ క్లినిక్ ను 7వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సిద్ధల బీరప్ప ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. బీరప్ప మాట్లాడుతూ మన కాలనీలో డెంటల్ క్లిక్ రావడం ఎంతో సంతోషం అనీ , డెంటల్ డాక్టర్స్ ఉపయోగం ఎక్కువగా ఉందని అన్నారు . పెరుగుతున్న జనాభా రిత్యా ఈ యొక్క క్లినిక్ ప్రాముఖ్యత ఎక్కువ ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి రెడ్డి , లక్ష్మీ నగర్ కాలనీ సెక్రటరీ నరేష్ రెడ్డి, సురేష్ మోహన్ , వెంకటేష్ లు పాల్గొన్నారు.



# మానుకోట నియోజకవర్గంలో దవాఖానలు అభివృద్ధి చేయాలి



**విశ్వంభర, మహబూబాబాద్ః** మహబూబాబాద్ నియోజక వర్గంలో పేదలకు ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందాలని వారికి మారుమూల పట్టణానికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు అని పేద ప్రజల సౌకర్యర్థం నెల్లికుదురు మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను 30 పడకల దవాఖానగా అప్ గ్రేడ్ చేయాలని ,మరియు గూడూరు మండల కేంద్రంలో 30 పడకల దవాఖానను 50 పడకల దవాఖానగా తీర్చిదిద్ది పేదలకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి వర్యులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు వినతి పత్రం అందజేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా "భూక్య మురళీ నాయక్.. దానికి సానుకూలంగా స్పందించినా మంత్రి వీలైనంత త్వరగా చేస్తామని హామీ ఇచ్చారు.ద

# గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచిన విజయ్ దేవరకొండ

**విశ్వంభర, షాద్‌నగర్ః** గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు విజయ్ దేవరకొండపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినా ఇప్పటికీ అతడిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడాన్ని గిరిజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ మేరకు గిరిజన యువ నేత ఆకాష్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సినీ నటుడు అల్లు అర్జున్‌కి ఒక న్యాయం, విజయ్ దేవరకొండకి ఇంకొక న్యాయమా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ట్రైబల్ కమ్యూనిటీని పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోల్చిన వ్యక్తిని ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం దారుణం. కేవలం నామమాత్రంగా కేసు నమోదు చేసి ఊరుకున్న ప్రభుత్వం ఏ సంకేతాలు ఇస్తోంది అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విజయ్ దేవరకొండను తక్షణమే అరెస్ట్ చేసి, గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖను గిరిజన యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బాధిత గిరిజన సమాజానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు సంతోష్ నాయక్, ఆకాష్ చౌవన్,ప్రకాష్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మనస్వినికి వద్దిరాజు అభినందన..



**విశ్వంభర,ఇనుగుర్తి:** మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కొణతం నరేందర్ స్వప్న దంపతుల కూతురు మనస్విని ని గాయత్రి గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత,బిఆర్ఎస్ రాష్ట్ర నేత వద్దిరాజు కిషన్ అభినందించారు.మనస్విని కేసముద్రం మోడల్ స్కూల్ 10వ,తరగతిలో 581 మార్కులు సాధించడంతో ఆమెకు బాసర త్రిబులైటీ లో ప్రవేశం లభించింది. దీంతో కిషన్ ఆమెకు స్వయంగా శుక్రవారం మిఠాయిలు తినిపించి అభినందిస్తూ ప్రోత్సహిం చారు.ఉన్నత చదువులలో మరింత రాణించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు తేవాలని అభిలాషించారు.

# ఈ నెల 27న శ్రీ మహంకాళి బోనాలు

**విశ్వంభర,చైతన్యపురి :** డివిజన్ మున్సిపల్ కాలనీలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం లో బొడ్రాయి మరియు బోనాల పండుగ మహొత్సవం ఈ నెల 27 న జరుపనున్నారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ కి ఆహ్వానం పత్రికను మున్సిపల్ కాలనీ ప్రెసిడెంట్ కొల్లూరు శ్రీహరి, ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. 26 వ తేదీన శనివారం బొడ్రాయి పూజ, 27 నాడు బోనాలు జరగనున్నట్లు తెలిపారు.



# ఘనంగా గోరింటాకు సంబరాలు

**ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల శ్రీనివాస్ గుప్త**




**విశ్వంభర, కూకట్‌పల్లిః** వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం కమ్యూనిటీ హాల్ కూకట్ పల్లి కాలనీ లో తెలంగాణ స్టేట్ అవోపా మహిళ విభాగం ఆధ్వర్యంలో జరిగిన గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా టి పీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోరింటాకు సంబరాలు అంటే ఆషాడ మాసంలో మహిళలు తమ చేతులకు గోరింటాకు పెట్టుకుని జరుపుకునే సంబరాలు అని, ఇది ఒక సంప్రదాయ పండగలగా తెలంగాణలో జరుపుకుంటారని, మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని, అంటువ్యాధులను దూరం చేసుకుంటారని, ఈ సంబరాలు ఆషాడ మాసంలో ప్రత్యేకంగా మహిళలు జరుపుకుంటారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో అవోప రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శేఖర్ ,మహిళ విభాగం అధ్యక్షురాలు వందనపు శిల్పా , ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్ , ఆర్గనైజేషన్ కార్యదర్శి కట్ట రవి కుమార్ గుప్త, మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి ప్రియాంక ,కోశాధికారి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

# పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు



**విశ్వంభర, చింతపల్లి :** పోలేపల్లి రాంనగర్ శివారులో శనివారం సాయంత్రం 5' గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వ్యక్తులను చింతపల్లి ఎస్సై తన సిబ్బందితో రైడ్ చేయగా నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి రెండు మోటార్ సైకిల్, నాలుగు సెల్ ఫోన్లు మరియు 10,500 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీనగర్ కాలనీలో ‘ గోరింట ‘ సందడి

**ఆషాడ మాసంలో స్త్రీలు, యువతులు**



**విశ్వంభర, నల్లగొండః** గోరింటాకుతో సందడి చేయడం సహజమే. ఆ గోరింట వేడుకను కూడా అనుబంధాల వారధిగా సామూహికంగా జరుపుకోవడం విశేషం. ఆ విశేషానికి నల్లగొండ పట్టణం లోని పానగల్ రోడ్డు శ్రీనగర్ కాలనీ వేదిక అయింది. శనివారం కాలనీలోని మహిళలంతా ఒకచోట గూడి ఆనందోత్సాహాల నడుమ గోరింట వేడుకను జరుపుకు న్నారు. , పిల్లల కేరింతలు ఆటపాట ల మధ్య సంతోషంగా గడిపారు. ముత్తయిదువలంతా దీర్ఘ సుమంగళిగా ఉండాలని జరుపుకునే ఈ వేడుకలో కాలనీ లోని మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల మన సంస్కృతి సంప్రదాయాలు మన ముందు తరాలకు అందించబడతాయని కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలోసంధ్య, వరలక్ష్మి, మంగ, మాధవి, పద్మ, రాజేశ్వరి, కవిత, సుజాత, మంజుల, లక్ష్మి, అశ్విని, సుభద్ర, ధనలక్ష్మి, జ్యోతి, రాణి, కీర్తి, నవనీత, శివాని, విజిత, మానస సత్యవతి కళావతి తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డ నారాయణరావు మృతి బాధాకరం



**విశ్వంభర, కోదాడః** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ప్రముఖ సిపిఐ సీనియర్ నాయకుడు, నల్గొండ జిల్లా నుంచి రజాకారులను తరిమికొట్టిన యోధుడు దొడ్డ నారాయణరావు మృతి బాధాకరమని కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు తెలిపారు. శనివారం నారాయణరావు మృతి పట్ల చిలుకూరులోని వారి నివాసానికి వెళ్లి ఆయన మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తుది శ్వాస వరకు ఆదర్శంగా జీవించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మృతి సమాజానికి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, కార్యదర్శి యలమందల నరసయ్య, ఉమ్మడి జిల్లా నాయకులు పైడిమరి వెంకటనారాయణ, ఆవుల రామారావు, తోట శీను, కనగల నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలు కోటేశ్వరరావు,వెంకట్ రెడ్డి, కోశాధికారి బాబా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే,ఎంపీల కృషి పట్ల డయాలసిస్ బాధితుల హర్షం



**విశ్వంభర,నెల్లికుదురు:** మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకలకు పెంచాలని ఎమ్మెల్యే డా.మురళి నాయక్ మంత్రి రాజనర్సింహ ను కోరడం,డయాలసిస్ సెంటర్ ను స్థానిక పీహెచ్సీలో ఏర్పాటు చేయాలని ఎంపీ పోరిక బలరాం నాయక్ కలెక్టర్ తో మాట్లాడడం పట్ల డయాలసిస్ బాధితులు చంద్రమౌళి గౌడ్, బిలావత్ నరేష్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం వారు వేరువేరుగా మాట్లాడుతూ..మానుకోట అభివృద్ధి ప్రదాతలు ఎమ్మెల్యే,ఎంపీలు ప్రజల ఆరోగ్యం పట్ల స్పందిస్తున్న విధానం వారి పనితీరుకు నిదర్శనమన్నారు. డయాలసిస్ బాధితులు సుదూర ప్రయాణం చేసి అవస్థలు పడుతున్నారని స్వయాన వైద్యులైన ఎమ్మెల్యే,ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే ఎంపీ గుర్తించడం పేషెంట్లకు మేలు చేకూరుతుందని సంతోషం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# చిత్రకారులను కళాకారులుగా గుర్తించాలి



**విశ్వంభర, ఆమనగల్లు:**సకల కళాకారుల్లో ఒకరైన చిత్రకారులను కూడా కళాకారులుగా సర్తించాలని తెలంగాణ చిత్ర కళాకారుల అసోసియేషన్ ఉపాదక్షులు రూపం వెంకటరెడ్డి కోరారు.శనివారం విలేకర్ల సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాక ముందు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి తెలంగాణజాయింట్ యాక్షన్ కమిటి ఇచ్చిన పిలుపును అందుకొని ఆనాటి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ అనే పదం చేడిపేస్తే, కచ్చితంగా రాజద్రోహం కేసు పెట్టి లోపల వేస్తా అని అన్న కేసులకు భయపడ కుండా ఆనాటి ప్రభుత్వాన్ని ఎదిరించి తెలంగాన్ని రాష్ట్రం వ్రాయడం జరిగింది.రాష్ట్ర సరిహందున తెలంగాణ రాష్ట్రం మా జన్మహక్కు అని వ్రాయడం జరిగింది అందు వలన మమ్మల్ని కళాకారులగా గుర్తించి ఇప్పుడు పాటలుపడిన కళాకారులకు ఇచ్చిన సర్తింపు మాకు ఇవ్వాలని చిత్రకారుడైన మన ముఖ్య. మంత్రి రేవంత్ రెడ్డి ని కోరుచున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాలో తెలంగాణ చిత్ర కళాకారుల అసోసియేషన్ సభ్యులు కొండల్, లింగంగౌడ్, గోపీ,యాదయ్య మరేష్,లోకేష్ మహేశ్, రామకృష్ణ . శేఖర్, తదితరులు. వున్నారు.

# వికలాంగుల సదస్సుకు తరలి రావాలి..



**విశ్వంభర,ఇనుగుర్తి:** పద్మశ్రీ మందకృష్ణ నేడు మానుకోటలో వికలాంగుల పెన్షన్ల పెంపుపై న జరిగే సదస్సుకు హాజరవుతున్న దృష్ట్యా అధిక సంఖ్యలో తరలిరావాలని పి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెడుపాక లక్ష్మయ్య వికలాంగులకు,బడుగు బలహీన వర్గాలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎలక్షన్ల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వితంతువులు, వృద్ధులకు రూ.4000,వికలాంగులకు 6000 పెంచుతామన్న హామీని అమలు చేయాలన్నారు.ఆగస్టు 13న మందకృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే వికలాంగుల మహా గర్జనకు నేడు మానుకోటలో సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఎస్సీ బాలుర వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**విశ్వంభర, రామన్నపేటః** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రం లో గల ఎస్సి బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనకి చేసిన జిల్లా కలెక్టర్ హన్మంతరావు. విద్యార్థులకి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారు లేదా చెక్ చేశారు. రోజు సాయంత్రం స్నాక్స్ పెట్టడం లేదు ఇక మీద అయిన రోజు పెట్టాలని ఆదేశించారు. విద్యార్థులకి కొత్త స్కూల్ డ్రెస్ లు వచ్చాయా అని అడిగారు.వసతిగృహం లో ఉండే బాత్రూమ్ డోర్స్ సరిగా లేవు అని , ఫాన్స్ తిరగటం లేదు అని విద్యార్థులు అడగటంతో వెంటనే వాటిని రిపేర్ చేయిస్తా అని చెప్పారు. ఆడుకోవడానికి కూడా గేమ్స్ కిట్ కావాలి అని కోరడంతో క్యారంబోర్డు లు,చెస్ బోర్డ్స్,వాలీబాల్ పంపిస్తా అని చెప్పారు. హాస్టల్ లో మంచి నీటి ఫిల్టర్ పనిచేయడం లేదు తెలుసుకొని వెంటనే మరమత్తులు చేయించాలని వార్డెన్ కి చెప్పారు. హాస్టల్ ఉండే కోమల్ అనే విద్యార్థి పుట్టిన రోజు అని తెలుసుకొని చాక్లెట్లు ఇచ్చి విద్యార్థి చేత హాస్టల్ విద్యార్థులు అందరికీ చాక్లెట్స్ పంపిని చేయించారు. మీ హాస్టల్ కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తాం. మీరు బాగా కష్టపడి చదువుకోవాలి. 10 వ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన వారికి సైకిల్స్ పంపిణీ చేసి మీ తల్లిదండ్రులకు సన్మానం చేస్తామన్నారు

# నాగారం తాహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు మాయం

**ఆరోపిస్తున్న దరఖాస్తుదారులు**

**విశ్వంభర, నాగారంః** నాగారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఫామ్స్ మాయమవుతున్నాయని మండల ప్రజలు దరఖాస్తుదారులు మండిపడుతున్నారు.కుటుంబ సభ్యులు నిర్ధారణ జనన ధ్రువీకరణ దరఖాస్తు లు విద్యార్థుల చదువుల నిమిత్తం ఆదయ దృవీకరణ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల కొరకు అప్లై చేసుకోనీ మీ సేవ లో ఆన్లైన్ చేయించుకొని తహసిల్దార్ కార్యాలయం లో వచ్చి చూడగా దరఖాస్తు లు మయమవుతున్నాయి. దీంతో ప్రజలు దిక్కు తోచని పరిస్థితిలో మళ్ళీ మీ సేవ కు వెళ్లి మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పైసలు ఇస్తే మాత్రం దరఖాస్తు జాగ్రత్తగా ఉంచుతున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు.పైసలు ఇవ్వని వారి దరఖాస్తులు మాత్రం గాలికి వదిలి వేస్తున్నారు అని ప్రజలు వాపోతున్నారు.గతం లో పని చేసిన ఆర్ ఐ, ఎం పి ఎస్ వో లు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి వందల సంఖ్యలో దరఖాస్తులను తమ వద్ద ఉంచుకొని ఇబ్బందులకు గురిచేసినారని తహసిల్దార్ కార్యాలయం లో అసలు ఏమి జరుగుతుందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో



ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

# 42శాతం రిజర్వేషన్లు అమలు ఖాయం

**విశ్వంభర, సిద్దిపేటః** రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుచేసి చూపించబోతున్నారని సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ ఛార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆలకుంట మహేందర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు శనివారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పూజల, అత్తు మాట్లాడుతూ పేద ప్రజల ఇంటి కలను సాకారం చేస్తున్న మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో పేరు



రానివారు ఆందోళన పడొద్దని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇండ్లు అందిస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆయన కుటుంబ సంక్షేమం తప్ప ప్రజల సంక్షేమం పట్టించుకోలేదన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. కులగణన చేసి దేశానికే రేవంత్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన ప్రజలకిచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. బీఆర్ ఎస్ ఉనికిని కాపాడుకునేందుకు రాష్ట్రంలో అలజడి రేపేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ముద్దం లక్ష్మి, గయాజుద్దీన్, సనా, రజిత, వల్లపు శ్రీకాంత్, రాకేశ్, సాయిప్రతాప్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**విశ్వంభర, కోదాడః**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పలువురు బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెరిక కల్యాణ మండపంలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం మంత్రివర్గం తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకు రావడానికి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు కాసాని శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ సభలో, జోడో యాత్రలో తమ నాయకుడు రాహుల్ గాంధీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్ ప్రకారం తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బీసీల సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బలహీన వర్గాలు బలోపేతం అయ్యేందుకు ఈ బిల్లు ఎంతో దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషా బోయిన భాస్కర్, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు కందుల కోటేశ్వరరావు రామినేని శ్రీనివాసరావు చింతలపాటి శ్రీనివాసరావు, పుల్లూరి అచ్చయ్య,బడేటి వెంకటేశ్వర్లు, మూసి శ్రీనివాస్, నక్క చంద్రం, బుడిగం నరేష్,చిలక రమేష్, పిట్టల లక్ష్మయ్య, మూసి మట్టయ్య, వీరబాబు, రామయ్య, సైదిబాబు, మైలారి శెట్టి



సైదయ్య, అమర గాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం

**విశ్వంభర,షాద్ నగర్ః** బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ దగ్గర మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది.బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం.ఇది బీసీ ల చిరకాల స్వప్నం ఈ నిర్ణయంతో బీసీలకు రాజకీయంగా



సామాజికంగా ప్రాధాన్యత లభిస్తుంది బీసీల అభ్యున్నతికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే కృష్ణాజి , రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచెర్ల యాదయ్య, రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మాధవాచారి, వేణుగోపాల్, హైదరాబాద్ జిల్లా జగన్ గౌడ్, నరేష్ , నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ విషయంలో బిజెపి ఎందుకు జాప్యం చేస్తుందో ప్రజలకు వివరించాలి

**- పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**

**విశ్వంభర, కరీంనగర్ః** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర సర్కార్ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడంతో పాటు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా జాతీయ కాంగ్రెస్ అఖిల నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఇచ్చిన హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో తెలంగాణ శాసనసభ మరియు శాసనమండలిలో



బిల్లును ప్రవేశపెట్టి తీర్మానం చేయడమే కాక ఆ బిల్లును గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది, కానీ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ గత 8 నెలలుగా ఈ విషయంలో కాలయాపన చేస్తుంది, ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం బీసీలకు రేపు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేస్తూ, కేంద్ర మంత్రి బండి సంజయ్ మరియు బిజెపి పార్టీ ప్రతినిధులు దేశవ్యాప్తంగా కుల గనన జరిపే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ పై ఒత్తిడి తీసుకురావాలని, బీసీల పట్ల తమ వైఖరియంతో స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# వికలాంగుల సమస్యల పరిష్కరించాలి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి..



**విశ్వంభర, బషీర్ బాగ్:** వికలాంగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ సమక్షంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి తన వంతు ప్రయత్నం తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ హబీబ్ మియా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరబోయిన లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షులు ముక్కు నర్సయ్య లు తెలిపారు. సమస్యలన్నీ కొంత సమయం తీసుకుని ఖచ్చితంగా పరిష్కారం చేసే బాధ్యత తనపై మీద ఉందని, ఈనెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, సమక్షంలో స్త్రీ–శిషు సంక్షేమ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజ ఆధ్వర్యంలో దివ్యాంగ ఉద్యోగ సమస్యలపై సమావేశం వేర్పాటు చేయాలని మంత్రి తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు. దివ్యాంగ ఉద్యోగులకు ఆర్ పి డబ్ల్యూడీ యాక్టు 2016 చట్టం ప్రకారం పెంచబడిన 4 శాతం రిజర్వేషన్ ను అన్ని డిపార్ట్మెంట్లలో కేటగిరీల వారిగా అమలు చేయాలని, ప్రమోషన్లలో ఆడిక్యూసి నిబంధనను తొలగించాలని,జీవో 317 బాధితులకు తక్షణమే వారి సొంత స్థలాలకు బదిలీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దివ్యాంగ ఉద్యోగులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఓడి సౌకర్యంతో కూడిన వెసులుబాటును కల్పించాలని, దివ్యాంగ ఉద్యోగులకు అదనపు సిఎల్ లను మంజూరు చేయాలని కోరారు. ఇంటర్ చేంజ్ కి అవకాశం కల్పించాలని ,అన్ని రకాల కేటగిరి దివ్యాంగులకు 10 లోపు రోస్టర్ పోస్టులను కేటాయించి, ఉద్యోగులకు ఓ పి ఎస్ అమలు చేయాలన్నారు. సర్వీస్ తో నిమిత్తం లేకుండా పూర్తి పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి మొక్క వెంకట నర్సయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మెంగ శ్రీనివాసరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బొల్లం మహేందర్, వరికుప్పల కొండల్, ఎలుక నరేష్, పగిళ్ల వెంకన్న, మమ్మద్ మతిన్, అనిల్ వేద కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తరం రాస్తున్న కవిత్వానికి కవి లేఖలు ఒక పరామర్శ



**విశ్వంభర, హైదరాబాద్:** కొత్త తరం రాస్తున్న కవిత్వానికి ఒక పరామర్శ తగుళ్ళ గోపాల్ ధాన్యపురాశి కవి లేఖలు, నాగిళ్ల రమేశ్ ఎంపలి కవి లేఖలు అని ప్రొఫెసర్ కాశీం, ప్రముఖ విమర్శకులు రచయిత డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. యువ కవి పేర్ల రాము అధ్యక్షతన జరిగిన తగుళ్ళ గోపాల్ కవి లేఖలు ధాన్యపురాశి, నాగిళ్ళ రమేశ్ కవి లేఖలు ఎంపలి పుస్తకాలను ప్రొఫెసర్ కాశీం , డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతరం ఎలాంటి కవిత్వం రాస్తుందో తెలియాలంటే ఈ రెండు పుస్తకాలు ఒక ఉదాహరణగా నిలుస్తాయి అని అన్నారు. దర్భశయనం శ్రీనివాసాచార్య, జూకంటి జగన్నాథం వంటి సీనియర్ కవులకు ఈ రచయితలు లేఖలు రాశారు అందులో కూడా వారి కవిత్వాన్ని గురించే మాట్లాడతారు. దాని ద్వారా కొత్త రచయిత లు ఏం చదవాలో ఒక దిశానిర్దేశం చేసేలా మంచి లేఖలు తెలుగు సాహిత్యానికి అందించారని తెలిపారు. ఆయా కవులను ఒక్క వాక్యంలో చెప్పే శీర్షికలు పెట్టారని తెలిపారు. అధ్యక్షత వహించిన పేర్ల రాము మాట్లాడుతూ ఈ ఇద్దరు రచయితలు కవి సంగమం వేదికగా వారం వారం రాసిన కవిలేఖలే ఇప్పుడు పుస్తకరూపంలో ఒక చోటకు చేర్చారు. ఇద్దరు కలిసే ఈ లేఖలు రాశారు. ఇప్పుడు ఇద్దరూ కలిసే ఆవిష్కరించడం గొప్ప విషయం. ఈ రెండు పుస్తకాలను అంకితం తీసుకున్న కవి యాకూబ్, శిలాలోలితలు మాట్లాడుతూ కవిసంగమం ఇలాంటి ఎందరో మంచి కవులను తెలుగు సాహిత్యానికి పరిచయం చేసిందని, అందుకు ఈ కవి లేఖలు గొప్ప ఉదాహరణలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధాన్యపురాశి పుస్తకాన్ని డాక్టర్ మల్లెగోడ గంగా ప్రసాద్, ఎంపలి పుస్తకాన్ని దిలీప్ పరిచయం చేశారు. బొబ్బ రామ్, డా. విరించి విరివింటి, మహేష్ వేల్పుల, కవి లేఖలు రచయితలు తగుళ్ళ గోపాల్, నాగిళ్ల రామేశ్, రాజారాం తూముచర్ల, రాజారెడ్డి, ఆశారాజు, అనంతోజు మోహన్ కృష్ణ, నరేష్కుమార్ సూఫీ తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటిషియన్ కోర్సులో శిక్షణ




**విశ్వంభర,తొర్రూరు :** మహిళలకు ఆర్థిక స్వాలం బనకు నైపుణ్య శిక్షణల ద్వార ఆత్మస్థైర్యంతో సాధించవచ్చు అని మహబూబాబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. శనివారం రోజున ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి సహకారంతో శ్రీవాణి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 45 రోజుల బ్యూటిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు . అనంతరం డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ సమాజంలో పిల్లలు అభివృద్ధికి కుటుంబ పోషణకు కేవలం మగవారి సంపాదన మీదనే ఆధార పడకుండా ఆడవాళ్లు సమాజంలో ఒక మంచి వ్యాపారవేత్తలుగా అభివృద్ధి సాధించడానికి తద్వారా కుటుంబ పోషణ ,పిల్లల సంరక్షణ లో ముందు ఉండడానికి మరి ముఖ్యంగా ఇటువంటి నైపుణ్య శిక్షణలు వారిని సమాజంలో ఆత్మస్థైర్యంతో జీవించ డానికి ఎంతగానో దోహదపడతాయని సూచించారు. ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మాట్లాడుతూ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ మహిళలు ,బాలల సంక్షేమం కొరకు పనిచేస్తుందని బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, బాలల పైన లైంగిక దాడులు నిరోధించడంలో భాగంగా మహిళలకు ఉపాధి మార్గాలను ఏర్పరచడానికి ఈ యొక్క శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ యొక్క శిక్షణ పొందిన మహిళలు సమాజంలో పిల్లల పైట్ల మహిళల పట్ల జరుగుతున్న ఆకృత్యాలను ఎదిరించుటకు ఆత్మస్థైర్యంతోటి ముందుకు సాగాలని ,ఉపాధి మార్గాలను ఎంచుకొని జీవించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో నందు ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, నలంద స్కూల్ ప్రిన్సిపాల్ రవిందర్ , వెంకన్న, ట్రైనర్స్ శివలక్ష్మి ,ప్రీతి తదితరులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి



**నాఫోన్ ట్యాపింగ్ చేసిన జగదీష్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు చేపట్టాలి**
**మాజీ డీసీఎంఎస్ చైర్మన్, బీసీ జేపీసీ సమన్వయ కర్త వట్టె జానయ్య యాదవ్**

**విశ్వంభర, సూర్యాపేట:** తన ఫోను టాప్ అయిందని సిటీ అధికారులు తనకు నోటీసులు ఇచ్చారని , జూలై 14 వ తేదిన తాను విచారణకు హాజరవుతానని మాజి డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శనివారం గాంధీ నగర్ లోని ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023 ఎన్నికలకు ముందు అప్పటి ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తనపై కక్ష కట్టి తన ఫోన్ టాపింగ్ చేశారని తాను బీసీల తరపున ప్రశ్నిస్తున్నాననే విషయాన్ని తట్టుకోలేక తనపై కక్షగట్టి తన ఫోన్ ట్యాప్ చేసి ఎన్నికలలో తనకు ఓట్లు పడకుండా అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. 2023 ఎన్నికలకు ముందు తనపై వారం రోజుల్లో దాదాపుగా 60 కేసులు పెట్టి పీడియాక్ట్ బనాయించి జైల్లోనే తనను అంతం చేయాలని జగదీష్ రెడ్డి కుట్రలు చేశారని, తాను ప్రజల మద్దతుతో జగదీష్ రెడ్డి కుట్రలను ఎదిరించి నిలిచానని అన్నారు. జగదీశ్ రెడ్డి ఎన్నికలలో ఓడి పోతాడనే భయంతో తన ఫోన్ టాపింగ్ చేశారని ఆయన ఆరోపించారు. 2023 ఎన్నికలలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడి జగదీశ్ రెడ్డి గెలిచారని ఆయన తెలియజేశారు. 2014లో తెలంగాణ ఉద్యమం పేరుతో గెలిచినటువంటి జగదీశ్ రెడ్డి తర్వాత జరిగిన ఎన్నికల్లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడి గెలిచారని, అభివృద్ధి పేరుతో వేల కోట్లు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. జగదీశ్ రెడ్డి తనపై తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నించినప్పటికి, తాను ఎన్నికల్లో పోటీ చేశానని అయితే లక్షలాదిమంది తనకు మద్దతు ఇచ్చినప్పటికీ ఓట్లు పడకుండా చేయడానికి తీవ్రంగా ప్రయత్నించి తన అనుచరులను బెదిరించారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన మునుగోడు ఎన్నికల్లో కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అందులో కూడా జగదీష్ రెడ్డి కీలకపాత్ర పోషించ పోషించారని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేసి జగదీశ్ రెడ్డి పై కేసులను పెట్టి డిమాండ్ కు పంపాలని , శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనపర్తి రాజేష్, కుంభం నాగరాజు, వల్లాల సైదులు యాదవ్, కుంభం వెంకన్న, మీర్ అక్బర్, సుంకరబోయిన రాజు, బుల్లె సైదులు, పెద్దెబోయిన జానకి రాములు, ఆవుల అంజయ్య, సూపర్ సైదులు, ఉప్పల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి గణేష్ పౌర సన్మాన సభను విజయవంతం చేయాలి



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ నందు జూలై 13వ తేదీ ఆదివారం సాయంత్రం జరిగే సుధా బ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్ పౌర సన్మానం అభినందన సభ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణంలోని ప్రముఖులు, మేధావులు సంగీత అభిమానులు, కళాకారులు సామాజిక స్వచ్ఛంద సేవ సంస్థల సభ్యులు, వ్యాపార, వాణిజ్య వర్గాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని సుధాకర్ పివిసి ఎండి, సుధాబ్యాంకు చైర్మన్, ఆహ్వాన కమిటీ అధ్యక్షులు మీలా మహాదేవ్ అన్నారు. శనివారం సుధా బ్యాంకు నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దిరెడ్డి గణేష్ గత 20 సంవత్సరాలుగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కళామతల్లికి అనేక రకాలుగా సేవ చేస్తున్నారని, అనేకమంది కళాకారులను సూర్యాపేటకు తీసుకొని వచ్చి వారి ద్వారా త్యాగరాయ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారని అటువంటి కళామతల్లి ముద్దుబిడ్డను సన్మానించుకోవడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. పెద్దిరెడ్డి గణేష్ కు ఎన్టీఆర్ స్మారక అవార్డు రావడం చాలా గర్వించదగ్గ విషయమని స్వర్గీయ నందమూరి తారక రామారావు గొప్ప నటుడు అని కళామతల్లికి ఎనలేని సేవ చేశారని తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా తెలియజేశారని అన్నారు. అటువంటి మహానుభావుని అవార్డు గణేష్ కి రావడం నిజంగా సంతోషకరమని వారు తెలిపారు. పెద్దిరెడ్డి గణేష్ సన్మానం అంటే అది సూర్యాపేటకు చేసుకున్న సన్మానంగా భావించాలని ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయిత వాగ్దాటి అనంత శ్రీరామ్ రావడం మన అదృష్టంగా భావించాలని, అనంత శ్రీరామ్ సందేశం కూడా వినడానికి పెద్ద సంఖ్యలో రావాలని అన్నారు. గతంలో పెద్దిరెడ్డి గణేష్ సూర్యాపేట పట్టణానికి సుద్దాల అశోక్ తేజ, ఎస్పీ బాలసుబ్రమణ్యం, గొల్లపూడి మారుతీ రావు ,తనికెళ్ల భరణి వంటి ప్రముఖులను తీసుకొని వచ్చి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారని గత 20 ఏళ్లుగా సుధా బ్యాంకు ద్వారా త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి రాజా,కక్కిరేణి చంద్రశేఖర్ ,తోట శ్యాం ప్రసాద్ ,అప్పం శ్రీనివాసరావు,మిన్న శివరామకృష్ణ , తికుళ్ళ సాయి రెడ్డి ఇరిగి కోటేశ్వరి, బొలిశెట్టి మధు, తోట సత్యనారాయణ,గాలి శ్రీనివాసు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వంగపల్లి పద్మకు తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారం



**విశ్వంభర, కోదాడ:** కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వసతి గృహ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వంగపల్లి పద్మ కు భారతరత్న పీవీ నరసింహారావు తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారం వరించింది. శనివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభ కళావేదికలో పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సాహితీ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు పోలోజు రాజకుమార్ చార్యులు చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. గత పది సంవత్సరాలుగా ఉద్యోగ సామాజిక సేవా రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ తనకు ఈ అవార్డును అందించినట్లు వంగపల్లి పద్మ ఏతెలిపారు. కాగా పురస్కారం రావడం పట్ల కోదాడ పట్టణ ప్రముఖులు, తోటి ఉద్యోగులు హర్ష వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ద

# యూనివర్సిటీలో ప్రమాదం.. నలుగురికి తీవ్ర గాయాలు





**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ వెంకటాపురం జనగాం ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కి చెందిన అనురాగ్ యూనివర్సిటీలో శనివారం ప్రమాదం జరిగింది స్లాబ్ కూలడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి అందులో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు క్షతగాత్రులు ఒడిస్సా వాసులుగా పోలీసులు గుర్తించారు క్షతగాత్రులకు నీలిమ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు.

# ఉత్సవాలకు ఆలయం ముస్తాబు



**విశ్వంభర, గుండాల:** విశ్వంభర వస్తాకొండూర్ గ్రామంలో ఈ నెల 13 ఆదివారం రోజు జరిగే మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవానికి బీఆర్ఎస్ నాయకులు శ్యామల శ్రీశైలం ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు ఈ వస్తా కొండూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం లష్కర్ బోనాలు జరిగే రోజునే ఇక్కడ జరగడం విశేషం.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**విశ్వంభర, వెల్దండ:** మండల కేంద్రానికి చెందిన ఎండి ఆసిఫ్ అనారోగ్యతో మృతి చెందాడు. శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో యెన్నం భూపతి రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, ఎండి రషీద్, మారేపల్లి శ్రీను, బడక రామకృష్ణ, రమేష్, రేవెల్లి రాజు, దాసరి మహేష్, గంగపు అంజి, శివ, భరత్ పాల్గొన్నారు.

# మహిళా కూలీల కష్టాలను తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని



**విశ్వంభర, కళ్యాణదుర్గం:** సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి కళ్యాణదుర్గం మండలం ఎమ్ కొండాపురం గ్రామానికి వెళ్తుండగా రోడ్డు పక్కన వేరుశెనగ పంటలో కలపలు తీస్తున్న మహిళా కూలీలను పలకరించి వారితో పాటు కలపను తొలగిస్తూ వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు.. మహిళలు ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరగా తప్పకుండా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం పక్కనే కంది పంటలో ఎద్దులతో మెట్ల గుంటకలు వేస్తున్న రైతు పొలంలోకి వెళ్లి తాను కూడా రైతునే అంటూ ఎమ్మెల్యే అమిలినేని గుంటక తోలారు.

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం



**విశ్వంభర, కళ్యాణదుర్గం:** సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ముద్దినాయనపల్లి వెళుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి వెంకటాంపల్లి గ్రామస్థులతో కలసి మార్కెట్ యార్డు డైరెక్టర్ ధనుంజయ నాయక్ గజమాలతో ఘన స్వాగతం పలికారు.. గ్రామానికి చెందిన బోయ విరుపాక్షి కుమార్తె ధరణి బీఎస్సీ నర్సింగ్ చదువు కోసం కళాశాల యాజమాన్యంతో మాట్లాడి తన స్వంత నిధుల 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామస్థులు గ్రామానికి రహదారి వేయించాలని విన్నవించగా తప్పకుండా వేయిస్తానని హామీ ఇచ్చారు.

www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

## ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయాలి



**విశ్వంభర, బషీర్ బాగ్:** 2014 నుండి చాలా బ్యాక్‌లాగ్ ఖాళీలు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటిలో కొన్ని ఇప్పటికీ కోర్టు కేసులలో ఉన్నాయనీ వాటిని వెంటనే భర్తీ చేయాలని నిరుద్యోగుల ఫోరం అనుజ్ కుమార్ అన్నారు.నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందనీ, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు.ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని అనుజ్ కుమార్ అభ్యర్థించారు. నిరుద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హామీ ఇచ్చారనీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను నిరుద్యోగుల ఫోరం చైర్మన్ అనుజ్ కుమార్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో సివిపి కుమార్, శంకర్, శివ, ఇతరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షునికి సన్మానం



**విశ్వంభర, రామన్నపేట:**హైదరాబాదు నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావును యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలానికి చెందిన బిజెపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్, మరియు ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరెకంటి మొగులయ్య కలిసి శాలువాతో సన్మానం చేశారు.

## పనిచేయని ఏటీఎంలు.. వినియోగదారులకు ఇబ్బందులు




**విశ్వంభర, రామన్నపేట:**యాదాద్రి భువన గిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ఎస్బీఐ, కెనరా, కో-ఆపరేటివ్ బ్యాంకులు తమ బ్రాంచీలను, వాటికి అనుగునంగా ఏ.టి.ఎం మెషీన్లను ఏర్పాటు చేశాయి. రెండవ శనివారం, ఆదివారం వరుసగా సెలవు రోజులు కావడంతో నగదు అవసరాలకు ప్రజలు ఏ.టి.ఎం లకు వెళ్ళి నగదు విత్ డ్రా చేస్తారు. కానీ ఒక్క ఏ.టి.ఎం కూడా పనిచేయక పోవడం వల్ల మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురొ?ంటున్నారు. వరుసగా సెలవు రోజులు వచ్చినపుడు నగదు లభ్యతను ఏ.టి.ఎం మెషీన్లలో ఏర్పాటు చేయాలి, కానీ చేయకపోవడం వల్ల, ఏ.టి.ఎం లు పనిచేయక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వినియోగదారుల అకౌంట్లలో తగినంత నగదు ఉంచకపోతే చార్జీలు వేసే బ్యాంకులకు తమ ఏ.టి.ఎం మెషీన్లు పని చేయకున్నా, వాటిలో నగదును ఉంచకపోయినా బ్యాంకుల మీద ఎందుకు చార్జీలు వేయకూడదు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై బ్యాంకుల యాజమాన్యాలు విచారించి వినియోగదారుల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

## రామన్నపేట తహసిల్దార్ ఆఫీసు ఆకస్మిక తనిఖీ



**విశ్వంభర, రామన్నపేట:**యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ ఆఫీసును యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించినారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల తహసిల్దార్ లాల్ బహదూర్, డిప్యూటీ తహసిల్దార్ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, ఆర్ఐ రాజేశ్వర్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లె పువ్వుల టీ గురించి తెలుసా..? దీన్ని తాగితే ఎన్నో అద్భుతమైన లాభాలు..!

మల్లె పువ్వులను సాధారణంగా మహిళలు తమ జుట్టులో ధరిస్తుంటారు. అలాగే శుభ కార్యాల్లో, దైవ పూజ కోసం కూడా వినియోగిస్తారు. మల్లె పువ్వుల్లో చాలా రకాలు ఉంటాయి. అయితే బొండు మల్లె పువ్వులతో చేసిన టీ పొడి మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని మనం హెర్బల్ టీగా సేవించవచ్చు. ఈ క్రమంలోనే మల్లె పువ్వుల టీ తయారు చేసి తాగితే అనేక లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పలు వ్యాధులకు ఈ టీ ఔషధంగా పనిచేస్తుందని, అలాగే అనేక పోషకాలను కూడా అందిస్తుందని అంటున్నారు. మల్లె పువ్వుల టీలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఎల్-థియానైన్ అనే సమ్మేళనం కూడా అధికంగా ఉంటుంది. అందువల్ల ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మల్లె పువ్వుల టీని రోజుకు ఒకటి లేదా రెండు కప్పుల మోతాదులో తాగితే అనేక లాభాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.గుండె ఆరోగ్యానికి..మల్లె పువ్వుల టీలో ఉండే పాలిఫినాల్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించడంలో సహాయ పడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వృద్ధాప్యం రాకుండా అరికట్టవచ్చు. ముఖంపై ఉండే ముడతలు పోతాయి. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మల్లె పువ్వుల టీని సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.మానసిక ప్రశాంతతకు..మల్లె పువ్వుల టీలో కెఫీన్, కాటెకిన్స్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ టీని రోజూ రెండు కప్పులు తాగితే మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు మల్లెపువ్వుల టీని సేవిస్తుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ టీని సేవించడం వల్ల మనకు ఎల్-థియానైన్ అనే సమ్మేళనం లభిస్తుంది. ఇది మానసిక ప్రశాంతతను అందిస్తుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గిస్తుంది. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ స్వాగతిస్తున్నాం



**విశ్వంభర, హైదరాబాద్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఘనంగా స్వాగతిస్తామని చిలకమర్రి నరసింహ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ అన్నారు తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని చెప్పడాన్ని సామాజిక స్పృహ ఉన్న వారు బీసీలకు న్యాయం కోరుకునే వారు అందరూ పార్టీలకతీతంగా సంఘాలకు అతీతంగా సపోర్ట్ చేస్తారు అందులో ఏమాత్రం సందేహం లేదు కానీ అనుమానం అంత ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న వారు ఏమైనా కుటిల నీతి ఫన్నీ ఇది అమలు కాకుండా ప్రదర్శించి ఆ నెపం ప్రతిపక్షాల మీద వేసి చేతులు దులుపుకో చూస్తుందా అన్నదే ప్రశ్ ప్రశ్న అందర్నీ వేధిస్తుంది నిజంగానే ప్రభుత్వ పెద్దలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలంటే ఒకవైపు రాష్ట్రపతి దగ్గర ఫైల్ పెండింగ్లో ఉండగా రాష్ట్రపతి ఆమోదం లేకుండా గవర్నర్ గారు ఈ ఫైల్ ను ఆమోదిస్తారా మరోవైపు 50% రిజర్వేషన్స్ మించ కూడదనే నిబంధన ఉండగా ఏమైనా లీగల్ గా సమస్యలు వస్తాయా ఆర్డినెన్స్ ద్వారా అమలు చేసిన గాని అది ఎన్ని రోజులు ఆచరణలో ఉంటుంది ఈ రిజర్వేషన్స్(1) ఉద్యోగాలలో (2)ప్రమోషన్లలో అమలు చేస్తారా లేక కేవలం స్థానిక సంస్థల కె పరిమితరం అవుతారా ప్రభుత్వం వీటిని అన్నిటిని మనస్ఫూర్తి గా రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొని 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తుందా లేక ప్రతిపక్షాలపై నెపంవేసి తప్పించుకో చూస్తుందా అన్నదే 1000/శాతం వేధిస్తున్న ప్రశ్న ఇదంత సజావుగా జరగాలంటే మొదలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నిజాయితీగా చిత్తశుద్ధి బీసీలకు 42./ రిజర్వేషన్స్ అమలు చేయాలని ఉంటే అన్ని పక్షాలు ప్రజలు ప్రజాసంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తాయి ఎవరు బీసీలకు అన్యాయం జరగాలని కోరుకోరు ఎందుకోసం అంటే ఇప్పటికే ఈ బీసీ పేరుతో 10% రిజర్వేషన్లు అమలు కావడంతో 59% అయింది కాబట్టి 50% రిజర్వేషన్స్ దాటకూడదనే నిబంధనను కేంద్ర ప్రభుత్వం అధిగమించింది కాబట్టి అడ్డంకి కాదు ఆనాడే మండల్ కమిషన్ రిపోర్ట్ను బట్టి బీసీలు 52% ఉన్నారని తెలిసింది నేడు తెలంగాణ కుల గణనలో 56% ఉన్నారు కాబట్టి భారతదేశంలో ఎవరి కులాల సంఖ్యను బట్టి వారికి రిజర్వేషన్ దక్కాలని(జిస్కీ జిత్నా సంఖ్య ఉస్కా ఉత్న భాగ్య దారి) అని గౌరవ మాన్య శ్రీ కాన్షీరామ్ గారి పోరాటం మేరకు అమలు చేయాలని కోరుతున్నాం.

# ఘనంగా గోరింటాకు మహోత్సవం




**విశ్వంభర, మెట్ పల్లి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని వాసవి గార్డెన్స్ లో గోరింటాకు మహోత్సవాన్ని ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు , మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు పట్టణ మహిళ ఆర్యవైశ్య కుటుంబీకులు ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొన్నారు మహిళలు చిన్నారులు సంస్కృతిక కార్యక్రమంలో దాండియా నృత్యం లో ఉత్సాహంగా పాల్గొని ఆర్యవైశ్య గోరింటాకు మహోత్సవాన్ని విజయవంతం చేశారు మైలారపు రాంబాబు పట్టణ అధ్యక్షుడుగా ఎన్నికైన దగ్గర నుండి మహిళలకు సంబంధించిన అనేక కార్యక్రమాలు బతుకమ్మ దాండియా ప్రప్రతమంగా గోరింటాకు మహోత్సవాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఆర్యవైశ్య మహిళలు చిన్నారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుల మైలారపు లింబాద్రి మాజీ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు కోట సుమన్ పాల్గొన్నారు మాజీ అధ్యక్షులు కోట్ల సుమన్ మాట్లాడుతూ మన సాంప్రదాయ పండుగల లో మెట్ పల్లి ఆర్యవైశ్య మహిళల ను ప్రోత్సహిస్తూ ప్రస్తుత ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు కార్యక్రమంలో, మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న శాశ్వత శనివార ఉపహార ప్రసాద కైంకర్య సేవ

**విశ్వంభర,తొర్రూరు:** డివిజన్ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం వికాస తరంగిణి తోరూర్ శాఖ నిర్వహణలో "శాశ్వత శనివార ఉపహార ప్రసాద కైంకర్య సేవ"లో భాగంగ, పూర్వపు లయన్స్ గవర్నర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండపల్లి సుధాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ఎస్ రామ నరసయ్య ,సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి కోశాధికారి లయన్ వజినపల్లి శ్రీనివాస్ ల సహకారంతో భక్తులకు ప్రసాద వితరణ చేశారు అర్చకులు ఆరుట్ల శ్రీకాంత ఆచార్యులు ఆలయంలో .డాక్టర్ సుధాకర్ రెడ్డి గోత్రనామాలతో ఆలయ అర్చన చేసి ఆశీర్వచనం తెలియజేశారు. వీరికి ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయకమిటీ పక్షాన శతమానం భవతి గా స్వామి వారి ఆశీస్సులు అందాలని పుట్టినరోజు వేడుకలు జరుపు కోవాలని కోరుకుంటున్నామ న్నారు . అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ. కార్యక్రమంలోలయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ బాధ్యులు నవీన్ కుమార్, దామెర సరేష్,, బాధ్యులు డాక్టర్ పి కిరణ్ కుమార్ డాక్టర్ అనిల్ కుమార్ ఆలయ కమిటీ,వికాస తరంగిణి సభ్యులు నాళ్ళ కృష్ణమూర్తి బోనగిరి శంకర్,ఇమ్మడి రాంబాబు, అనసూయ శైలజ, తమ్మి రమేష్ బిజ్జల ప్రసాద్,చిదురాల శ్రీనివాస్తదితరులు పాల్గొన్నరు.




# కరెంటు బిల్లు చెల్లించని కాంగ్రెస్ నాయకులు

**విశ్వంభర, దేవరుప్పుల:** జనగాం జిల్లా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గ్రామస్తులకు మంచినీళ్ళ కోసం ఎస్ డి ఎఫ్ నిధుల నుండి నూతన వాటర్ ప్లాంటు ను నిర్మాణం చేసి ఏప్రిల్ 3 తేదిన ఏమ్మెల్యే యశస్విని రెడ్డి ప్లాంటు పారంభించారు.ఆ రోజు నుండి వాటర్ ప్లాంటు నీళ్ళు పోసి క్యాను కు 5 రూపాయలు వసూలు చేస్తున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గత మూడు నెలల నుండి వాటర్ ప్లాంటును గ్రామ పంచాయితి కి అందజేయకుండా వాటర్ ప్లాంటు పై వచ్చిన ఆదాయం కరెంటు బిల్లు చెల్లించకుండా సొమ్ము చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పంచాయితి కార్యదర్శి వాటర్ ప్లాంటు ను గ్రామ పంచాయితీకి అందజేయాలని స్థానిక కాంగ్రెస్ లీడర్లు ను అడుగగా మేము వాటర్ ప్లాంటు పైన మేము పెట్టుబడి పెట్టినాము మా మా పెట్టుబడి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ అప్పజెప్తామని సమాధానం ఇవ్వాగా కార్యదర్శి ఎంపీడీవోకు తెలియజేయగా వారికి అదే సమాధానం ఇవ్వగా వాటర్ ప్లాంటు కరెంట్ బిల్లు చెల్లించకుండా ఉన్న దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో చేతులు కలిపి వారికి మద్దతుగా నిలిచారు వారిపై చర్యలు తీసుకోని వాటర్ ప్లాంట్ ను గ్రామ పంచాయితి అందజేయాలన్న స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.



# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం

**విశ్వంభర, మెట్ పల్లి:** మెట్ పల్లి పట్టణంలో నిన్న రాత్రి జరిగిన మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం నూతన అధ్యక్ష,క ార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వర్ణకారులకు వృత్తిపరంగా ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని, పరిష్కారానికి తప్పకుండా తన వంతు కృషి చేస్తానన్నారు.అలాగే స్వర్ణకార సంఘం సేవా భవనానికి నిధులు మంజూరు చేయాలని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ జువ్వాడి నర్సింగారావు కి విన్నవించగా..తప్పకుండ నిధుల మంజూరు చేయిస్తానని అన్నారు. అర్హులైన స్వర్ణకార కుటుంబాలకు ప్రభుత్వపరంగా వచ్చే పథకాలతో లబ్ధి చేకూరేలా చూస్తానని,స్వర్ణకారులలో స్థలం ఉండి ఇల్లు లేని వారుంటే తప్పకుండా మంజూరు చేయిస్తానని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిగా బిజ్జారపు నవీన్, ప్రధాన



కార్యదర్శిగా తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడి గాలిపెల్లి నాగరాజు, కోశాధికారిగా ఇల్లెందుల ఉదయ్, సహాయ కార్యదర్శిగా తొగిటి నరేష్ లచే ఎన్నికల అధికారులు బిజ్జరపు మురళి,ఏలేశ్వరం నాగభూషణం,తోగిటి శ్రీనివాస్ లు ప్రమాణ స్వీకారం చేయించారు .వీరితోపాటు కార్యవర్గ సభ్యులు తిప్పవరం అశోక్, నాంపల్లి పవన్ , ఇల్లెందుల నరేష్, తుమ్మనపల్లి మారుతిల కు ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను జువ్వాడి నర్సింగరావు తో పాటు,స్వర్ణకారులు,బులియన్ అసోసియేషన్ అధ్యక్షులు పూలమాలలు, శాలువాలతో ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, నాంపల్లి మారుతి,వంగల మహేందర్, బిజ్జరపు భూమేశ్వర్, గన్నారపు కిషన్, శ్రీధర్. కోటగిరి వెంకటస్వామి, బిజ్జారపు శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దశరథం, అల్లూరి మహేందర్ రెడ్డి, తిపిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లక్ష్మణ్,మెటుపల్లి సిల్వర్ జువెల్లర్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తోగిటి రమేష్,ప్రధాన కార్యదర్శి కోటగిరి తిరుమల్,ఉపాధ్యక్షుడు బిజ్జరపు రఘునాథ్,స్వర్ణకార సంఘం కార్యదర్శి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు శ్రీపాద సతీష్,సహాయకార్యదర్శి కలికోట లక్ష్మణ్,జగిత్యాల, కోరుట్ల,రాయికల్,ఖానాపూర్ బులియన్ అధ్యక్షులు మురళి,బిజ్జరపు శ్రీనివాస్,శ్రీనివాస్,వెంకటాద్రి,స్థానిక స్వర్ణకార సంఘం, వ్యాపార సంఘం నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలుగడ్డల జ్యూస్‌ను అంత తేలిగ్గా తీసుకోకండి.. ఎన్నో అద్భుతమైన లాభాలు ఉంటాయి..!

ఆలుగడ్డలు అంటే చాలా మందికి ఇష్టమే. వీటితో రకరకాల వంటకాలను చేసి తింటుంటారు. కూరగా, వేపుడు, చిప్స్, బిర్యానీ వంటి వాటిల్లో ఆలుగడ్డలను ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే వీటితో జ్యూస్‌ను తయారు చేసి తాగితే ఎన్నో లాభాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆలుగడ్డల జ్యూస్‌ను తాగితే పోషకాలు లభించడంతోపాటు పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని వారు అంటున్నారు. 100 ఎంఎల్ ఆలుగడ్డల జ్యూస్‌ను సేవిస్తే అనేక పోషకాలను పొందవచ్చు. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే విటమిన్లు బి9, బి6, పొటాషియం, ఐరన్, క్యాల్షియం, జింక్, ఫాస్ఫరస్, మాంగనీస్, కాపర్, పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా రక్షిస్తాయి.వాపులు, నొప్పులకు..ఆలుగడ్డల జ్యూస్‌ను సేవించడం వల్ల సహజసిద్ధమైన అంటాసిడ్ మాదిరిగా పనిచేస్తుంది. జీర్ణాశయంలో అధికంగా ఉత్పత్తి అయ్యే యాసిడ్ల పరిమాణం తగ్గుతుంది.దీంతో అసిడిటీ తగ్గుతుంది. జీర్ణాశయం, పేగుల గోడలు సురక్షితంగా ఉంటాయి. అల్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఆలుగడ్డల జ్యూస్ ప్రీ బయోటిక్ ఆహారంగా పని చేస్తుంది. ఈ జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆలుగడ్డల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి.వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువే. ముఖ్యంగా ఫినోలిక్ సమ్మేళనాలు, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, రుమాటిజం, కీళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం పొందవచ్చు.రోగ నిరోధక వ్యవస్థకు..ఆలుగడ్డల జ్యూస్‌లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఈ జ్యూస్‌లో అధికంగా ఉండే జింక్ రోగ నిరోధక శక్తిని పెంచేందుకు సహాయం చేస్తుంది. అందువల్ల ఆలుగడ్డల జ్యూస్‌ను సేవిస్తుంటే ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. రోగాల నుంచి త్వరగా కోలుకుంటారు.



# జో రూట్ ప్రపంచ రికార్డ్

## • అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న జో రూట్

టెస్ట్ క్రికెట్ చరిత్రలో కేవలం నలుగురు ఆటగాళ్ళు మాత్రమే 200ం క్యాచ్‌లు తీసుకున్నారు. ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ ఇప్పుడు ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. అది కూడా రాహుల్ ద్రవిడ్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టి.. నంబర్ వన్‌గా నిలిచాడు. లార్డ్స్ వేదికగా భారత్ తో జరిగిన 3వ టెస్ట్ మ్యాచ్ లో జో రూట్ టీమిండియా బ్యాట్స్ మన్ కరుణ్ నాయర్ ను క్యాచ్ తో పట్టుకున్నాడు. ఈ క్యాచ్ తో టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్ లు పట్టిన ఫీల్డర్ గా జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ పేరిట ఉండేది. 301 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేసిన ద్రవిడ్ మొత్తం 210 క్యాచ్‌లు పట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు జో రూట్ ఈ రికార్డును బద్దలు కొట్టడంలో విజయం సాధించాడు. జో రూట్ ఇప్పటివరకు 156 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి, 296 ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేశాడు. ఈ సమయంలో, అతను తీసుకున్న క్యాచ్‌ల సంఖ్య సరిగ్గా 211లి. దీనితో, టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న ఫీల్డర్‌గా జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ప్రపంచ రికార్డు శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనే పేరిట ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో 768 ఇన్నింగ్స్‌లలో (టీ20ంటెస్ట్ంవన్డే) ఫీల్డింగ్ చేసిన జయవర్ధనే మొత్తం

# కరుణ్ నాయర్ తన స్థానాన్ని నిలబెట్టుకోవాల్సిందే



కానీ కరుణ్ నాయర్ వాళ్ల ఆశల మీద నీళ్లు చల్లాడు. కరుణ్ నాయర్ ఐదు ఇన్నింగ్స్‌లలో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో మొత్తం 13 సెంచరీలు నమోదయ్యాయి. అందులో శుభ్‌మన్ గిల్ ఒక డబుల్ సెంచరీ కూడా ఉంది. కానీ కరుణ్ నాయర్ బెస్ట్ స్కోరు కేవలం 40 పరుగులు మాత్రమే. ఈ టెస్ట్ సిరీస్‌లో భారత ఆటగాడు ఐదు ఇన్నింగ్స్‌లలో కేవలం 23.40 సగటుతో 117 పరుగులు మాత్రమే చేశాడు. ఈ రెండు జట్ల మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ ఖాతా

ఎనిమిదేళ్ల తర్వాత టీమిండియాలోకి తిరిగి వచ్చిన కరుణ్ నాయర్ ఇప్పటివరకు ఇంగ్లాండ్ పర్యటనలో తన బ్యాటింగ్‌తో ఆకట్టుకోలేకపోయాడు. అతనిపై అభిమానులకు చాలా అంచనాలు పెట్టుకున్నారు.

కూడా ఓపెన్ చేయలేకపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో 20 పరుగులు చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో కూడా కరుణ్ నాయర్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఆశించారు. కానీ తను టీమిండియా అభిమానులను నిరాశపరిచాడు. టీమిండియా ఈ మ్యాచ్‌ను 336 పరుగుల తేడాతో గెలిచినప్పటికీ, నాయర్ మొదటి ఇన్నింగ్స్‌లో 31 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 26 పరుగులు మాత్రమే చేశాడు.మూడో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను 40 పరుగులు చేశాడు.. ఇది ఈ సిరీస్‌లో అతని బెస్ట్ స్కోరు. కరుణ్ నాయర్‌కు వరుసగా ఛాన్సులు వస్తున్నాయి కానీ అతను వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాడు. కరుణ్ నాయర్ టీమిండి యాలోకి 8 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చాడు. అతను టెస్ట్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ కూడా సాధించాడు. అంతకుముందు ఈ భారత బ్యాట్స్‌మెన్ దేశీయ క్రికెట్‌లో చాలా బాగా రాణించాడు. అతను కర్ణాటక టీం తరఫున ఆడి భారీ పరుగులు సాధించాడు. కానీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన తర్వాత అతని ఫామ్ పడిపోయింది. కరుణ్ నాయర్ అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ గణాంకాల విషయానికి వస్తే.. అతను 9 మ్యాచ్‌లలో 44.63 సగటుతో 491 పరుగులు చేశాడు. అతని బెస్ట్ స్కోరు 303 నాటౌట్. ఇంగ్లాండ్ మీద అతను 6 మ్యాచ్‌లలో 8 ఇన్నింగ్స్‌లలో 62.42 సగటుతో 437 పరుగులు చేశాడు.టీమిండియా తరఫున కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లలో 120.20 స్ట్రైక్ రేట్‌తో 601 పరుగులు సాధించాడు.ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలు ఉన్నాయి. అంతేకాకుండా, రిషబ్ పంత్ కూడా అద్భుతంగా రాణించి ఇంగ్లాండ్ బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. అతను రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ సిరీస్‌లో భారత ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కూడా సెంచరీలు సాధించారు. కరుణ్ నాయర్ టీమిండియాలో తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో పెద్ద స్కోరు చేయడం తనకు చాలా ముఖ్యం.

# కపిల్ దేవ్‌ను దాటేసిన బుమ్రా



లార్డ్స్ టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రా భారత ఫాస్ట్ బౌలర్లకు ఇప్పటివరకు కలలో కూడా సాధ్యం కాని దాన్ని నిజం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా, మూడో టెస్ట్ రెండో రోజు ఉదయం బంతి పట్టుకోగానే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లపై సునామీలా విరుచుకుపడ్డాడు. అతను ఈ ఇన్నింగ్స్లో 5 వికెట్లు తీయడమే కాకుండా దిగ్గజ బౌలర్ కపిల్ దేవ్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి, జస్ప్రీత్ బుమ్రా తన కెరీర్‌లో 15వ ఐదు వికెట్ల ఘనతను పూర్తి చేసుకున్నాడు. దీనిలో స్పెషాలిటీ ఏంటంటే.. ఇది విదేశీ గడ్డపై బుమ్రా 13సార్లు ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. దీంతో అతను కపిల్ దేవ్‌ను వెనక్కి నెట్టాడు. కపిల్ దేవ్ పేరు మీద 12 సార్లు ఐదు వికెట్లను తీసిన ఘనత సాధించిన రికార్డు ఉంది. ఇప్పుడు బుమ్రా విదేశీ గడ్డపై అత్యధిక సార్లు ఐదు వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు.విదేశీ గడ్డపై అత్యధిక ఐదు వికెట్ల ఘనతలు సాధించిన వారిలో జస్ప్రీత్ బుమ్రా టాప్ ప్లేసులో ఉన్నాడు. బుమ్రా తర్వాతి స్థానంలో భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఉన్నాడు. అతను విదేశీ గడ్డపై 12 సార్లు ఐదు వికెట్లు తీశాడు. మూడో స్థానంలో భారత అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరైన అనిల్ కుంబ్లే నిలిచాడు.. తను 10 సార్లు ఈ ఫీట్‌ను నమోదు చేసుకున్నాడు. ఇక నాలుగో స్థానంలో టీమిండియా సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ ఉన్నాడు. అతను 9 సార్లు ఈ ఘనతను సాధించాడు.లార్డ్స్ మైదానంలో ఏదో ఒక రికార్డును తమ పేరు మీద నమోదు చేసుకోవాలని ప్రతి క్రికెటర్ కలలు కంటారు. కానీ బుమ్రా ఈ మైలురాయిని చేరుకున్న తర్వాత కూడా చాలా సైలెంటుగా కనిపించాడు. శుక్రవారం ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ సందర్భంగా తన స్పెల్‌లో జోఫ్రా ఆర్చర్‌ను అవుట్ చేసి అతను ఐదు వికెట్లు పూర్తి చేసుకున్నాడు. అది బుమ్రాకు ఆ ఉదయం లభించిన నాలుగో వికెట్. తన అద్భుతమైన బౌలింగ్ సాయంతో భారత్ ఇంగ్లాండ్‌ను 387 పరుగులకే కట్టడి చేసింది.రెండో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్ 4 వికెట్ల నష్టానికి 251 పరుగులతో ముందుకు సాగింది. జామీ స్మిత్, బ్రైడాన్ కార్స్ హాఫ్ సెంచరీలు సాధించారు. అయితే, ఆ తర్వాత ఇంగ్లాండ్ జట్టు భారత బౌలర్ల ముందు తడబడింది.

# సెంచరీతో చరిత్ర సృష్టించిన కేఎల్ రాహుల్



ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ దుమ్మురేపుతున్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో రెండో సెంచరీ నమోదు చేశాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన రాహుల్.. 176 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో కీలక భాగస్వామ్యాలతో రాహుల్ జట్టును ఆదుకున్నాడు. అయితే సెంచరీ పూర్తయిన వెంటనే షోయబ్ బషీర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కరుణ్ నాయర్‌తో కలిసి రెండో వికెట్‌కు 61 పరుగులు జోడించిన రాహుల్.. రిషబ్ పంత్‌తో నాలుగో వికెట్‌కు 141 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.క్రికెట్ పుట్టిల్లు లార్డ్స్‌లో రాహుల్‌కు ఇది రెండో సెంచరీ. దాంతో ఓ అరుదైన రికార్డ్‌ను కేఎల్ రాహుల్ తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్ట్‌ల్లో లార్డ్స్ వేదికగా రెండు శతకాలు నమోదు చేసిన తొలి ఆసియా ఓపెనర్‌గా నిలిచాడు. ఈ ఘనతను అందుకున్న రెండో బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. రాహుల్ కంటే ముందు టీమిండియా దిగ్గజ క్రికెటర్ వెంగ్‌సర్కార్ లార్డ్స్ వేదికగా మూడు సెంచరీలు బాదాడు. లార్డ్స్ వేదికగా కేఎల్ రాహుల్ తన తొలి శతకాన్ని 2021లో నమోదు చేశాడు. ఆ మ్యాచ్‌లో టీమిండియా 151 పరుగుల తేడాతో విజయం సాధించింది. విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాలు లార్డ్స్ వేదికగా సెంచరీ అందుకోలేకపోయారు. లార్డ్స్ మైదానంలో భారత్ నుంచి 10 మంది బ్యాటర్లు మాత్రమే సెంచరీలు నమోదు చేసి హానర్ బోర్డులో తమ పేరును లిఖించుకున్నారు.ఓవరాల్‌గా కేఎల్ రాహుల్‌కు ఇది 10వ టెస్ట్ సెంచరీ కాగా.. ఇంగ్లండ్ గడ్డపై నాలుగో టెస్ట్ శతకం. దాంతో ఇంగ్లండ్ గడ్డపై మూడు సెంచరీలు సాధించిన తొలి భారత ఓపెనర్‌గా రాహుల్ నిలిచాడు. గ్రేమ్ స్మిత్(5 సెంచరీలు) తర్వాత 2000 నుంచి ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సెంచరీలు బాదిన విదేశీ ఓపెనర్‌గా రికార్డ్ అందుకున్నాడు. రాహుల్ సాధించిన 10 టెస్ట్ సెంచరీల్లో 9 శతకాలు విదేశీ గడ్డపైనే నమోదు చేయడం గమనార్హం. ఇందులో ఇంగ్లండ్ గడ్డపై నాలుగు, దక్షిణాఫ్రికాలో రెండు, ఆస్ట్రేలియా, శ్రీలంక, వెస్టిండీస్‌లలో ఒక్కో సెంచరీలు ఉన్నాయి. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 5 ఇన్నింగ్స్‌లు ఆడిన రాహుల్ 42, 137,2, 55, 100 పరుగులతో రాణించాడు.

# కీరన్ పొలార్డ్ సూపర్ ఇన్నింగ్స్

మేజర్ లీగ్ క్రికెట్ 2025 టోర్నమెంట్‌లో ఎంఐ న్యూయార్క్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఛాలెంజర్ మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టును 7 వికెట్ల తేడాతో ఓడించి ఎంఐ న్యూయార్క్ రెండో సారి టైటిల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. డల్లాస్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఎంఐ న్యూయార్క్ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. ముందుగా టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టు బ్యాటింగ్ చేసింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 166 పరుగులు చేసింది. సూపర్ కింగ్స్ బ్యాటర్లలో కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్(42 బంతుల్లో 59 పరుగులు), అకీల్ హుస్సేన్(32 బంతుల్లో 55 పరుగులు), డొనొవాన్ ఫెరీరా(20 బంతుల్లో 32 పరుగులు) రాణించారు. ఈ ముగ్గురి ఇన్నింగ్స్ కారణంగా టెక్సాస్ సూపర్ కింగ్స్ 5 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేయగలిగింది. ఎంఐ న్యూయార్క్ బౌలర్లలో ట్రిస్టన్ లస్ 3 వికెట్లు పడగొట్టగా.. రిషిల్ ఉగార్కర్ 2 వికెట్లు తీశాడు. అనంతరం 167 పరుగుల లక్ష్యంలో న్యూయార్క్ జట్టు బరిలోకి దిగగా.. ఆరంభంలోనే క్వింటన్ డికాక్(6) రూపంలో కీలక వికెట్ ను కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ మైఖేల్ బ్రేస్ వెల్(8) కూడా పూర్తిగా విఫలమయ్యాడు. ఓపెనర్ మోనాంక్ పటేల్ 39 బంతుల్లో 49 పరుగులు చేశాడు. దీనితో పాటు నికోలస్ పూరన్ 36 బంతుల్లో అజేయంగా 52 పరుగులు చేశాడు. ఎంఐ న్యూయార్క్ స్టార్ బ్యాటర్ కీరన్ పొలార్డ్ దంచి కొట్టడంతో విజయం సొంతమైంది. పొలార్డ్ 22 బంతుల్లోనే 213.64 స్ట్రైక్ రేట్‌తో 47 పరుగులు చేశాడు. ఐపీఎల్ లాగే ఇప్పుడు మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో కూడా కీరన్ పొలార్డ్ సూపర్ కింగ్స్ ను ఓడించి జట్టుకు భారీ విజయాన్ని అందించి ఫైనల్‌కు చేర్చాడు. నికోలస్ పూరన్, కీరన్ పొలార్డ్ రెచ్చిపోవడంతో 19 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి ఎంఐ న్యూయార్క్ లక్ష్యాన్ని ఛేదించింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ బౌలర్లలో అకీల్, జియా ఉల్ హక్, నూర్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు.లీగ్ దశలో ఎంఐ న్యూయార్క్ ప్రదర్శన అంతగా ఆకట్టుకోనప్పటికీ.. వారు ఏదో విధంగా ప్లేఆఫ్స్‌కు చేరుకున్నారు. ఇప్పుడు వారు టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టును ఓడించి ఫైనల్‌కు చేరుకున్నారు. జులై 13న(సోమవారం) వేకువ జామున 5.30 గంటలకు వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుతో ఎంఐ న్యూయార్క్ జట్టు తలపడనుంది.



# టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఇటలీ మొదటిసారిగా అర్హత

టీ20 క్రికెట్ పరిచయం తర్వాత ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రజాదరణ పొందుతోంది. మూడు గంటల్లోనే మ్యాచ్ ఉత్సాహంగా ముగుస్తుంది. కాబట్టి అనేక యూరోపియన్ దేశాలు క్రికెట్ ఆడేందుకు ఆసక్తిని చూపుతున్నాయి. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఇటలీ మొదటిసారిగా అర్హత సాధించింది. దీని ద్వారా ఇప్పటివరకు క్రికెట్ వైపు చూడని యూరోపియన్ దేశాలలో ఇటలీ అర్హత సాధించడం ఒక ప్రత్యేకత. టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ కోసం యూరోపియన్ ప్రాంతీయ క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఇటలీ, నెదర్లాండ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఇటలీ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యాన్ని నెదర్లాండ్స్ జట్టు 16.2 ఓవర్లలో ఛేదించింది. దీని ద్వారా నెదర్లాండ్స్ జట్టు టీ20 ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధించింది. నెదర్లాండ్స్ జట్టుపై ఇటలీ ఓడినప్పటికీ.. గ్రూప్‌లో 4 మ్యాచ్ లు ఆడిన ఇటలీ 2 విజయాలు, ఒక పరాజయం, ఒక ఫలితం తేలని మ్యాచ్‌తో 5 పాయింట్లు ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలవడం ద్వారా ముందంజ వేసింది.పాయింట్ల పట్టికలో స్కాట్లాండ్ జట్టుతో పోలిస్తే అధిక రన్ రేట్ సాధించిన ఇటలీ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించింది. ఇదిలా ఉండగా.. గత 4 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్లలో స్థానం సంపాదించిన స్కాట్లాండ్ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించకుండానే నిష్క్రమించింది. మొత్తం 20 జట్లు 2026 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఆడనున్నాయి. ప్రస్తుతం వరకు 15 జట్లు అర్హత సాధించాయి. ఇంకా ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్ టోర్నమెంట్ నుంచి 3 జట్లు, ఆఫ్రికా క్వాలిఫయర్ ద్వారా రెండు జట్లు ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు అర్హత సాధించనున్నాయి.

# ఎనర్జిటిక్ స్టార్ పాటకు రాక్ స్టార్ వాయిస్!



సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ గురించి తెలియని వారుండరు. ప్రస్తుతం ఇండియాలో ఉన్న స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లలో అనిరుధ్ కూడా ఒకరు. చిన్న తనంలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి మ్యూజిక్ డైరెక్టర్ గా తన సత్తా చాటారు అనిరుధ్. తన టాలెంట్ తో వచ్చి అవకాశాలను అందుకుంటూ సినిమా సినిమాకీ తన క్రేజ్ ను పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం అనిరుధ్ చేతిలో ఎన్నో భారీ ప్రాజెక్టులున్నాయి. కింగ్‌డమ్, మ్యాజిక్, కూలీ, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ, మదరాసీ, జన నాయగన్, ది ప్యారడైజ్, జైలర్2, కింగ్ లాంటి ఎన్నో క్రేజీ సినిమాలకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఓ వైపు మ్యూజిక్ డైరెక్టర్ గా చాలా బిజీగా ఉంటున్న అనిరుధ్, మరోవైపు సింగర్ గా కూడా పాటలు పాడటం, ఇంకోవైపు మ్యూజిక్ కాన్సర్ట్ లు నిర్వహిస్తూ ఎంతో బిజీగా ఉంటారనే విషయం తెలిసిందే. అయితే అనిరుధ్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ తాను మ్యూజిక్ చేస్తున్న సినిమాలే కాకుండా పక్క మ్యూజిక్ డైరెక్టర్ కంపోజ్ చేసే ట్యూన్స్ కు కూడా గాత్రం అందిస్తారని తెలిసిందే. ఇప్పటికే ఎంతో మంది మ్యూజిక్ డైరెక్టర్లు ట్యూన్ చేసిన పాటలను పాడి తన గొంతుతో వాటిని నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లిన అనిరుధ్ ఇప్పుడు మరో సాంగ్ పాడటానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో అనిరుధ్ ఓ సాంగ్ పాడనున్నట్టు సమాచారం. గత కొన్నాళ్లుగా ఈ సినిమాలో హీరో రామ్ ఓ సాంగ్ ను రాశారని వార్తలు రాగా, ఇప్పుడు పాటను అనిరుధ్ పాడటానికి ఒప్పుకున్నారని అంటున్నారు. ఆల్రెడీ దానికి సంబంధించిన వర్క్స్ జరుగుతున్నాయని, ఈ నెలాఖారు నాటికి ఆ స్పెషల్ సాంగ్ ను రిలీజ్ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే వివేక్- మెర్విన్ మ్యూజిక్ లో పలు పాటలు పాడిన అనిరుధ్ ఇప్పుడు మరోసారి రామ్ సినిమా కోసం పాడనున్నారంటున్నారు. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్ర హీరో పాత్రలో నటించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా, ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతుంది.

# సప్తమి తప్పు చేసిందా...!

కన్నడ సినిమా పరిశ్రమ నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది ముద్దుగుమ్మలు తెలుగు సినిమాల్లో అడుగు పెట్టారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న హీరోయిన్ రష్మిక మందన్న కన్నడ బ్యూటీ అనే విషయం తెల్సిందే. రష్మిక మందన్న మాత్రమే కాకుండా టాలీవుడ్‌లో ఇంకా ఎంతో మంది బెంగళూరు ముద్దుగుమ్మలు ఉన్నారు. తాజాగా కర్ణాటక నుంచి సప్తమి గౌడ కూడా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. కాంతర సినిమాతో ఈ అమ్మడికి తెలుగులో ఇప్పటికే గుర్తింపు లభించింది. కాంతార సినిమాతో వచ్చిన పాపులారిటీ కారణంగా తెలుగులో పలు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కాయి. కానీ ఈమె మాత్రం ఆచితూచి సినిమాలు చేస్తూ వచ్చింది. కాంతార సినిమాలో కనిపించిన పాత్ర తరహాలోనే ఆఫర్లు వచ్చాయట. ఎక్కువ శాతం పల్లెటూరు నేపథ్యంలో అమ్మాయిగా, ముక్కు పుడక పెట్టుకుని, లంగా ఓణి ధరించే పాత్రలు రావడంతో వాటిని తిరస్కరించినట్లు చెప్పుకొచ్చింది. కాంతార సినిమా తర్వాత తనకు వచ్చిన ఆఫర్లన్నింటిని చేసి ఉంటే ఇప్పటికే తన సినిమాల సంఖ్య భారీగా పెరిగి ఉండేదని చెప్పుకొచ్చింది. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు చెప్పుకొచ్చిన సప్తమి గౌడ ఇటీవలే నితిన్‌తో కలిసి నటించిన తమ్ముడు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎలాంటి సినిమాల్లో నటించొద్దని అనుకుందో, ఎలాంటి పాత్రలు చేయకూడదని అనుకుందో అదే తరహా పాత్రలో తమ్ముడు సినిమాలో ఈ అమ్మడు కనిపించింది. మోడ్రన్ లుక్‌లో కనిపించాలని ఆశ పడుతున్న సప్తమి గౌడకు ఎక్కువ శాతం పల్లె నేపథ్యం ఉన్న పాత్రలు వస్తున్నాయి. తాను కోరుకుంటున్న పాత్ర కాకుండా మరో పాత్రను ఆఫర్ చేసినా కూడా ఎలా తమ్ముడు సినిమాకు సప్తమి గౌడ ఓకే చెప్పింది అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న పాత్రలను చేయాలని ఆశ పడుతున్న సప్తమి గౌడ ఎలా ఈ పాత్రకు కమిట్ అయిందని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. కాంతార సినిమా విడుదలైన వెంటనే ఈ సినిమాకు ఒప్పుకుందా అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. తమ్ముడు సినిమా దాదాపుగా రెండేళ్ల పాటు మేకింగ్ జరుపుకుంది. కొన్ని కారణాల వల్ల సినిమా నిరాశ పరిచింది.



# సూపర్ స్టార్ ను ఏడిపించిన బుక్



సూపర్ స్టార్ రజినీకాంత్. ఆయన స్క్రీన్ పై కనిపిస్తే చాలు చూద్దామనుకునే అభిమానులు ఎంతో మంది ఉన్నారు. తన స్టైల్, స్వాగ్ తో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను అందుకున్న రజనీకాంత్ ఏం చేసినా స్పెషల్ గానే ఉంటుంది. స్క్రీన్ పై ఆయన తన స్టైల్ లో అలా నడుచుకుంటూ వస్తున్నప్పుడు ఆడియన్స్ నుంచి వచ్చే రెస్పాన్స్ చూస్తే ఆయన క్రేజ్ ఏంటనేది అర్థమవుతుంది. ఏడు పదుల వయసులో కూడా రజినీకాంత్ వరుస పెట్టి సినిమాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. జైలర్ సినిమా తర్వాత సూపర్ ఫామ్ లోకి వచ్చిన రజినీ ఇప్పుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నారు. ఆగస్ట్ 14న కూలీ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.కాగా రజినీకాంత్ రీసెంట్ గా ఓ ఈవెంట్ కు హాజరయ్యారు. వెంకటేషన్ రాసిన గొప్ప నవల వేల్పారికి మంచి రెస్పాన్స్ వస్తున్న నేపథ్యంలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించగా దానికి రజినీకాంత్ చీఫ్ గెస్టుగా హాజరై అసలు ఇలాంటి కార్యక్రమానికి 75 ఏళ్ల ఏజ్ లో కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని స్లో మోషన్ లో నడవడం తప్ప బుక్స్ గురించి పెద్దగా తెలియని తనను ఎందుకు పిలిచారా అని షాకయ్యానని అన్నారు. రీసెంట్ గా ఓ ఈవెంట్ లో తాను మాట్లాడిన మాటలు హాట్ టాపిక్ అయిందని, అందుకే ఈసారి ఎంతో ఆచితూచి మాట్లాడతానని పేర్కొన్నారు. ఏం మాట్లాడాలనేది విజ్ఞానం నేర్పితే ఎలా చెప్పాలనేది టాలెంట్ చెప్తుందని, అది ఎంత చెప్పాలనేది స్టేజ్ డిసైడ్ చేస్తుందని, కానీ ఏం చెప్పకూడదనే విషయాన్ని మాత్రం మన అనుభవాలు నేర్పుతాయని రజినీ చెప్పారు. అయినా ఇలాంటి ఈవెంట్లకు కమల్ హాసన్ లేదా శివ కుమార్ అయితే సరిగ్గా సరిపోతారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తనకు బుక్స్ చదవాలనే ఇంట్రెస్ట్ రామకృష్ణ ఆశ్రమం వల్ల వచ్చిందని, ఇప్పటివరకు ఎన్నో గొప్ప పుస్తకాలను చదివానని చెప్పిన ఆయన కొందరు రచయితల్ని గుర్తు చేసుకున్నారు. జయకంధన్ రచనలు తననెంతో ప్రభావింత చేశాయని చెప్పిన సూపర్ స్టార్ ఆయన రాసిన ఓ పుస్తకం చదివి కన్నీళ్లు పెట్టుకున్నట్టు వెల్లడించారు.తన స్నేహితుల సూచన మేరకు తాను వేల్పారి బుక్ చదవడం మొదలుపెట్టి పావు వంతు పూర్తి చేశానని, మిగిలిన పుస్తకం సినిమా నుంచి రిటైర్ అయ్యాక పూర్తి చేయాలనుకుంటున్నట్టు తెలిపారు. అయితే వేల్పారి బుక్ ఆధారంగా తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఓ సినిమా తీయనున్న విషయాన్ని ఇప్పటికే పలుమార్లు చెప్పగా, ఈ బుక్ ఆధారంగా శంకర్ తీయబోచే ఆ సినిమా కోసం తానెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు రజినీ తెలిపారు.

# పెద్ది నుంచి గౌర్నాయుడు లుక్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో, గ్రామీణ క్రీడల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని.. వెంకట సతీష్ కిలారు నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. కాగా ఈ మూవీలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నారు. విజువల్ పరంగా సినిమాకి ప్రత్యేకంగా నిలిచేలా ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంగీతానికి ఎ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ లుక్స్‌తో సినిమాపై అంచనాలు కూడా భాగా పెరిగిపోయ్యాయి. అయితే తాజాగా చిత్రబృదం నేడు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను 'పెద్ది' చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా విడుదలైన శివరాజ్ కుమార్ ఫస్ట్ లుక్ సినిమాలోని అతని పాత్ర ఎంత బలమైనదో చూపించింది. మందపాటి హ్యాండిల్ బార్ మీసం, గంభీరమైన చూపుతో.. శివరాజ్ కుమార్ లుక్ అదిరిపోయింది.




# అవతార్ లాంటి టెక్నాలజీ ప్రవేశ పెడతా : శంకర్



ప్రస్తుతం తన మార్క్ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు డైరెక్టర్ శంకర్. ఇటీవల ఆయన తెరకెక్కించిన రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి. ఇందులో గేమ్ ఛేంజర్ లాంటి సినిమాలు ఉండడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడాయన తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. దాని వివరాలు పంచుకున్నారు. అది భారతదేశం గర్వించే సినిమా అవుతుందన్నారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. లక్ష కాపీలు అమ్ముడైన 'వేల్పారి' అనే నవల గురించి మాట్లాడారు. దీని ఆధారంగా ఆయన తన కలల ప్రాజెక్ట్‌ను తెరకెక్కించనున్నట్లు- తెలిపారు. ఒకప్పుడు నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రోబో'. ఇప్పుడు 'వేల్పారి'. భారీ బడ్జెట్‌తో ఇది రానుంది. ఇప్పటివరకూ చేసిన అతిపెద్ద చిత్రాల్లో ఇది ఒకటి అవుతుంది. దీనికి భారీ స్థాయిలో కాస్ట్యూమ్స్, ఆర్ట్ డిజైన్స్, టెక్నాలజీ అవసరం ఉంది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'అవతార్' వంటి చిత్రాలకు ఉపయోగించిన సాంకేతికను పరిచయం చేయనున్నాను. ప్రపంచమంతా దీన్ని గుర్తిస్తుంది. త్వరలోనే నా కల నిజం కావాలని కోరుకుంటున్నాను' అని శంకర్ తెలిపారు. భారీ అంచనాల నడుమ శంకర్- కమల్‌హాసన్ కాంబోలో తెరకెక్కిన 'ఇండియన్ 2' నిరాశను మిగిల్చింది.

Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwam hara.daily@gmail.com